
4th ANNIVERSARY

సూర్య


జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు


ఇంటర్ హాల్‌టికెట్లు వచ్చేశాయ్..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 08 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 07/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## మంత్రులకు ర్యాంకులు..

# ఎవరినీ తక్కువ చేయడానికి కాదు

### ప్రజలు చరిత్రాత్మక తీర్పుతో గెలిపించారు : సీఎం చంద్రబాబు

- వారి ఆశలు, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు నుంచే ప్రయత్నిస్తున్నాం
- గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నాం
- టీమ్ వర్క్‌గా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమనే విషయాన్ని తాను విశ్వసిస్తా..
- "పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు..
- మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం..
- ఎదురవుతున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం
- టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను..
- విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం..
- ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది
- పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా క్యాబినెట్ సహచర మంత్రులమంతా పనిచేస్తున్నాం
- సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం..
- ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను

2లో

**అమరావతి:** ప్రజలు చరిత్రాత్మక తీర్పుతో గెలిపించారని.. వారి ఆశలు, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు నుంచే ప్రయత్నిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నామని చెప్పారు. టీమ్ వర్క్‌గా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమనే విషయాన్ని

## తెలంగాణ కేబినెట్ విస్తరణ..

# ఇప్పట్లో లేనట్టే...

### మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం

- నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు
- ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం
- త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు
- సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం
- అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం
- రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు
- పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం
- ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ఢిల్లీ:** తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుంది. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు. బీసీలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారు" అని సీఎం వివరించారు.






## వైసీపీ అధినేత జగన్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన

# మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. వరుసగా పార్టీని వీడుతున్న ముఖ్యనేతలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈనేపథ్యంలో అంతే ధీటుగా పార్టీకి గుడ్ బై చెప్పిన నేతలు రియాక్ట్ అవుతున్నారు. మాజీ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, విజయసాయిరెడ్డిలు వైఎస్ జగన్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయాలు అనూహ్యంగా మలుపు తిరుగుతున్నాయి. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ నేతలు ఒక్కొక్కరుగా చేజారుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల రాజ్యసభ ఎంపీ పదవితోపాటు రాజకీయాల నుంచి తప్పుకున్న వైసీపీ సీనియర్ నేత విజయసాయిరెడ్డి మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. వైసీపీకి ఆయన గుడ్ బై చెప్పేయడంపై ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. సోషల్ మీడియా ది ఎక్స్ వేదికగా గట్టి కౌంటర్ ఇచ్చారు. ముఖ్యంగా తన క్యారెక్టర్‌పై వైఎస్ జగన్ చేసిన కామెంట్స్‌కు సాయిరెడ్డి ఇచ్చిన రిప్లై సంచలనంగా మారింది. వ్యక్తిగత జీవితంలో కూడా విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే, ఎవరికి ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదన్నారు విజయసాయిరెడ్డి. భయం అనేది తనలో ఏ అణువు అణువు లోను లేదన్నారు. కాబట్టే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని మరి రాజకీయాలనే వదులుకున్నానని విజయసాయిరెడ్డి స్పష్టం

..2వ పేజీలో



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై గత ఏడాది జూన్ నుంచి కూటమి సర్కార్ ఊరిస్తూనే ఉంది. అదిగో ఇదిగో అంటూ కాలం సాగదీస్తుంది. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబుతో పాటు విద్యామంత్రి నారా లోకేష్ కూడా రోజుకో ప్రకటన ఇస్తూనే ఉన్నారు. తాజాగా ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మరోమారు ఆసక్తికర ప్రకటన చేశారు. కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత ఆయన మంత్రులతో మాట్లాడుతూ.. వచ్చే మూడు నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జనాల్లోకి వెళ్లేలా కార్యచరణ రూపొందిచాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలు చేయాలని, ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని మంత్రులకు సూచించారు. అలాగే కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలో బడులు తెరిచే నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదని సీఎం తేల్చి చెప్పారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీలైతే తగ్గాలే తప్ప పెరగటానికి వీల్లేదన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5 లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఎన్ని పెట్టుబడులు అమల్లోకి వచ్చాయో ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం

..2వ పేజీలో

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై..

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై గత ఏడాది జూన్ నుంచి కూటమి సర్కార్ ఊరిస్తూనే ఉంది

# సీఎం చంద్రబాబు కీలక ప్రకటన..!!

### కూటమి సర్కార్ మాత్రం గత ఏడాది జూన్ నుంచి అదిగో ఇదిగో అంటూ కాలం సాగదీస్తూనే ఉంది

### మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని ఎప్పటికప్పుడు అధికార ప్రభుత్వం గుర్తు చేస్తుంది

- వచ్చే మూడు నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జనాల్లోకి వెళ్లేలా కార్యచరణ రూపొందిచాలి
- వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలు చేయాలి
- ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని మంత్రులకు సూచన
- కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలో బడులు తెరిచే నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలి
- కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలో బడులు తెరిచే నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలి
- రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదని సీఎం తేల్చి చెప్పారు
- రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీలైతే తగ్గాలే తప్ప పెరగటానికి వీల్లేదన్నారు
- విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5 లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేయాలి
- నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి
- సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మంత్రివర్గం కీలక నిర్ణయం
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై కేబినెట్‌లో చర్చ

> ఆంధ్రప్రదేశ్‌లో 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ కూటమి సర్కార్ మాత్రం గత ఏడాది జూన్ నుంచి అదిగో ఇదిగో అంటూ కాలం సాగదీస్తూనే ఉంది. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని ఎప్పటికప్పుడు అధికార ప్రభుత్వం గుర్తు చేస్తుంది..

సూర్య

శనివారం 08 ఫిబ్రవరి, 2025

## వైసీపీ అధినేత జగన్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన

# మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి

**(మొదటిపేజీ తరువాయి)**

చేశారు. వ్యక్తిగత జీవితంలో కూడా విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే, ఎవరికి ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదు. భయం అనేది నాలో ఏ అణువు అణువు లోను లేదు కాబట్టే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని మరి రాజకీయాలనే వదులుకున్నా. వైసీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం(ఫిబ్రవరి 6) మీడియాతో మాట్లాడుతూ.. పార్టీకి వరుసగా గుడ్ బై చెబుతున్న నేతల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. సాయిరెడ్డి కావచ్చు.. వెళ్లిపోయిన ఇతర నేతలు కావచ్చు, వెళ్లబోయే వాళ్లు కావచ్చు, ఎవరికైనా వ్యక్తిత్వం ముఖ్యమని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరింపులు, ప్రలోభాలు కామన్‌గా ఉంటాయని వాటికి నిలబడిన వాళ్లనే ప్రజలు గుర్తు పెట్టుకుంటారని వైఎస్ జగన్ అన్నారు. ప్రత్యర్థి పార్టీల బెదరింపులకు భయపడి వెళ్లిపోయిన వాళ్లను జనం పట్టించుకోరని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓపిక అవసరమన్నారు. పార్టీలు మారే వారికి గౌరవం ఉండదని జగన్ అన్నారు. క్యారెక్టర్, క్రెడిబిలిటీ ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్టు షేర్ చేసిన సాయిరెడ్డి.. ఎక్కడా జగన్ పేరెత్తకుండానే చెప్పాల్సింది సూటిగా చెప్పేశారు. వ్యక్తిగత జీవితంలో కూడా విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే, ఎవరికి ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదన్నారు. ఇదిలావుంటే, విజయసాయిరెడ్డి కంటే ముందే వైసీపీకి, రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన మోపిదేవి వెంకటరమణ కూడా ఇలాగే రియాక్ట్ అయ్యారు. జగన్ ప్రెస్‌మీట్‌లో తమపై జగన్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. తాను ప్రలోభాలు, ఒత్తిళ్లకు లొంగే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. అలా లొంగే వ్యక్తినే అయితే తనపై కేసులు ఉండేవి కాదని గుర్తు చేసుకున్నారు. ఈ విషయాలన్నీ జగన్‌కి కూడా తెలుసన్నారు. తాము ఎందుకు పార్టీని వీడాల్సి వచ్చింది.. అప్పుడే వివరంగా చెప్పామని మోపిదేవి స్పష్టం చేశారు

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై

# సీఎం చంద్రబాబు కీలక ప్రకటన..!!

**(మొదటిపేజీ తరువాయి)** ప్రారంభంలోగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. అలాగే సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై కేబినెట్‌లో చర్చ జరిపారు. మెనూలో చేసిన మార్పులపై సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ.. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినే విధంగా మెనూలో మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకం కోస పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సన్న బియ్యం తమ వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## మంత్రులకు ర్యాంకులు..

# ఎవరినీ తక్కువ చేయడానికి కాదు

**(మొదటిపేజీ తరువాయి)** త్రాను విశ్వసిస్తానన్నారు. మంత్రులకు ర్యాంకుల కేటాయింపు ఎవరినీ తక్కువ చేయడానికి కాదని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. "పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే.. మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం. ఎదురవుతున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం. ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప.. విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరూ టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో గురువారం విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా ఒకరితో మరొకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా క్యాబినెట్ సహచర మంత్రులమంతా పనిచేస్తున్నాం. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాం. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి.. సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# ఇంటర్ హాల్‌టికెట్లు వచ్చేశాయ్..

## వాట్సప్‌లో నేరుగా డౌన్‌లోడ్ చేసుకోండి

**రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో ఇంటర్ బోర్డు శుక్రవారం (ఫిబ్రవరి 7) ఇంటర్ హాల్‌టికెట్లను విడుదల చేసింది. అయితే ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌తోపాటు ఈసారి వాట్సప్ గవర్నెన్స్‌లో కూడా ఇంటర్ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం ఏపీ ప్రభుత్వం కల్పించింది..**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే.




ఈ క్రమంలో ఇంటర్ బోర్డు ఇంటర్ హాల్ టికెట్లను విడుదల చేసింది. అయితే ఈసారి వాట్సప్ గవర్నె న్స్‌లో ఇంటర్ హాల్ టికెట్లను అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థులు వాట్సప్ ద్వా రానే నేరుగా ఫిబ్రవరి 7వ తేదీ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించినట్లు బోర్డు వెల్లడించింది. ఫీజులు చెల్లించలేదని ప్రైవేటు కళాశాలల హాల్‌టికెట్లు ఆపేయడం వంటి ఘటనలు లేకుండా ఈ నిర్ణయం తీసుకుంది. కాగా ఇప్పటికే కూటమి సర్కార్ వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 161 సేవలను అందిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తాజాగా ఇంటర్ హాల్ టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 10 లక్షలకు పైగా విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. వాట్సప్ నంబరు 95523 00009 ద్వారా వారంతా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. అలాగే త్వరలో పదో తరగతి విద్యార్థులకు సైతం వాట్సప్ ద్వారా ఇలాంటి అవకాశం కల్పించాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. అలాగే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యాలయానికి అనుసంధానం చేసి పర్యవేక్షించనున్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 10 నుంచి 20 వరకు జరగనున్నాయి. కాగా మార్చి 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు, అలాగే మార్చి 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే ఇంటర్ బోర్డు షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. ఈ మేరకు పూర్తి షెడ్యూల్‌ను బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువచ్చింది.

# అద్భుతం చేసిన హైదరాబాద్ డాక్టర్లు..

## కృత్రిమ పురుషాంగంతో యువకుడికి కొత్త జీవితం

**నాలుగేళ్ల వయసులో సున్తీ తర్వాత ఇన్‌ఫెక్షన్ సోకడంతో అతని పురుషాంగాన్ని పూర్తిగా తొలగించారు వైద్యులు. అయితే ఓ యువకుడికి దానిని పూర్తిగా ల్యాబ్ పునర్నిర్మించి డాక్టర్లు కొత్త జీవితాన్ని ఇచ్చారు. ఈ తరహా సర్జరీని తెలంగాణాలోనే ఫస్ట్ టైమ్ అని చెప్తున్నారు. పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి...**

హైదరాబాద్ మెడికవర్ వైద్యులు అద్భుతం చేశారు. సోమాలియాకు చెందిన ఓ యువకుడికి ల్యాబ్‌లో కృత్రిమంగా తయారుచేసిన పురుషాంగాన్ని విజయవంతంగా అమర్చారు. సదరు వ్యక్తికి నాలుగేళ్ల వయసులో సున్తీ తర్వాత ఇన్‌ఫెక్షన్ సోకింది. దీంతో పురుషాంగాన్ని తొలగించాల్సి వచ్చింది. ఆ సమయంలో వృషణాల కింద నుంచి యూరిన్ పాస్ చేసే




ఏర్పాటు చేశారు. ఇప్పుడా యువకుడికి 20 ఏళ్లు. మన హైదరాబాద్ డాక్టర్లు అరుదైన సర్జరీ ద్వారా అతడికి కొత్త ఊపిరి పోశారు. మాదాపూర్‌లోని మెడికవర్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ రవికుమార్, పాస్టిక్ సర్జర్ డాక్టర్ దాసరి మధు వినయ్ కుమార్‌లు ఈ సర్జరీ తాలూకా వివరాలు వెల్లడించారు. సంవత్సరన్నర ముందు జరిగిన సర్జరీ అనంతరం యువకుడు పూర్తిగా కోలుకున్నట్లు వివరించారు. తాజాగా, అంగస్తంభన కోసం పినైల్ ఇంప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. 2 ఫేజుల్లో జరిగిన ఈ చికిత్స సక్సెస్ అయిందన్నారు. 20 ఏళ్ల యువకుడికి నాలుగేళ్ల వయసులో సున్తీ జరిగిందని చెప్పారు. ఆ సమయంలో తీవ్ర ఇన్‌ఫెక్షన్ కారణంగా పురుషాంగాన్ని తొలగించినట్లు వెల్లడించారు. అయితే 18 ఏళ్ల వయసు వచ్చేప్పటికి.. యూరిన్ పాస్ చేయడంలో సమస్య రావడంతో.. అతను మెడికవర్ ఆస్పత్రికి వచ్చాడు. దీంతో డాక్టర్లు యూరిన్ సాఫీగా పాస్ అయ్యేలా సర్జరీ చేశారు. తర్వాత పురుషాంగాన్ని పునఃసృష్టించి చేయాలని డిసైడయ్యారు. తొలుత అతడి పొట్ట, తొడ వద్దగల రక్తనాళాలు, మోచేతి వద్ద కండరాన్ని సేకరించి ల్యాబ్‌లో కృత్రిమంగా పురుషాంగాన్ని సృష్టించారు. ఆ తర్వాత మైక్రోవాస్క్యులర్ సర్జరీ ద్వారా రేడియల్ ఆర్టెరీ ఫోర్‌ఆర్మ్ ఫ్లాప్ పద్దతిలో తొలుత యువకుడి ముంజేయి వద్ద పురుషాంగాన్ని రూపొందించారు. అనంతరం దానిని రక్తనాళాలకు కనెక్ట్ చేశారు. ప్రయోగం సక్సెస్ అవ్వడంతో ఏడాదిన్నర కిందట సర్జరీ చేసి దానిని వృషణాల పైభాగంలో దానిని అతికించారు. పురుషాంగం నుంచి యూరిన్ పాస్ చేసేలా గొట్టాన్ని అమర్చి మూత్రాశయానికి కనెక్ట్ చేశారు. ఏడాదిన్నర తర్వాత.. యువకుడు స్పర్శ పొందడంతో అంగస్తంభన కోసం తాజాగా పిలైన్ ఇంప్లాంట్ చేసినట్లు డాక్టర్లు చెప్పారు. ఇప్పుడా యువకుడు మ్యారేజ్ చేసుకుని.. సంసారం జీవితం సాఫీగా గడపవచ్చని వెల్లడించారు. అయితే అప్పటి ఇన్‌ఫెక్షన్ కారణంగా వీర్యగ్రంథి డ్యామేజ్ అవ్వడంతో.. స్పర్మ్ ప్రొడ్యూస్ అయ్యే చాన్స్ లేదన్నారు. కాగా ఇన్నాళ్లు డిప్రెషన్‌లో ఉన్న ఆ యువకుడు పురుషాంగాన్ని తిరిగి పొందటంతో ఫుల్ హ్యాపీగా ఉన్నాడు. తనకు ట్రీట్మెంట్ చేసిన డాక్టర్లకు ఎమోషనల్‌గా థ్యాంక్స్ చెబుతున్నాడు. '

## ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ముందు

# హైడ్రామా..

### కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ

**మొన్న ఎన్నికలు ముగిసాయ్...! రేపు ఫలితాలు కూడా రాబోతున్నాయ్...! ఈ చిన్న గ్యాప్‌లోనూ ఢిల్లీ దద్దరిల్లుతోంది. ఒకరిపై మరొకరు విమర్శలతో విరుచుకుపడుతున్నారు. తీవ్ర ఆరోపణలకూ దిగుతున్నారు. ఇక తాజాగా ఢిల్లీలో నడుస్తున్న హైడ్రామా... ఫలితాలపై ఇంకాస్త ఆసక్తిని పెంచాయి. తమ నేతలను కొనేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆప్ ఆరోపిస్తుంటే... నిజాలు నిగ్గుతేల్చాలని బీజేపీ డిమాండ్ చేస్తుంటంతో ఢిల్లీ రాజకీయాలు మరింత హీటెక్కాయి.**

మొన్న ఎన్నికలు ముగిసాయ్%ౌ%! రేపు ఫలితాలు కూడా రాబోతున్నాయ్%ౌ%! ఈ చిన్న గ్యాప్‌లోనూ ఢిల్లీ దద్దరిల్లుతోంది. ఒకరిపై మరొకరు విమర్శలతో




విరుచుకుపడుతున్నారు. తీవ్ర ఆరోపణలకూ దిగుతున్నారు. ఇక తాజాగా ఢిల్లీలో నడుస్తున్న హైడ్రామా%ౌ% ఫలితాలపై ఇంకాస్త ఆసక్తిని పెంచాయి. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ముందు శుక్రవారం హైడ్రామా కొనసాగుతోంది. తమ ఎమ్మెల్యే అభ్యర్థులను బీజేపీ కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిందనే ఆప్ ఆరోపణలు కాకరేపాయి. 16 మంది ఆప్ అభ్యర్థులను కొనుగోలు చేసేందుకు.. బీజేపీ ఆఫర్ చేసిందని.. ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తోపాటు పలువురు నేతలు ఆరోపించారు. దాంతో.. నిగ్గుదేల్చాలని బీజేపీ డిమాండ్ చేయడం మరింత హీట్ పెంచింది. భారతీయ జనతా పార్టీ (%దీభీ%) పై మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించారు.. అసలేం జరిగిందంటే.. అరవింద్ కేజ్రీవాల్ తోపాటు పలువురు నేతలు.. గురువారం మాట్లాడుతూ.. తమ %మీూ% అభ్యర్థులను బీజేపీ కొనేందుకు యత్నించినట్టు ఆరోపణలు గుప్పించారు. ఆపరేషన్ లోటస్ ప్రారంభించారంటూ విమర్శించారు. ఇప్పటిదాకా 16 మందికిపైగా ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులకు బీజేపీ నుంచి ఫోన్ కాల్స్ వెళ్లినట్లు లెక్కతో సహా చెబుతున్నారు ఎంపీ సంజయ్ సింగ్. ఒక్కొక్కరికి 15 కోట్లు ఆఫర్ చేస్తున్నట్లు బీజేపీపై మండిపడ్డారు. బీజేపీ ఫిర్యాదుతో ఆప్ బేరసారాల ఆరోపణలపై %ూజదీ% దర్యాప్తునకు ఆదేశించారు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ %ఎఖ% సక్సేనా.. ఆ వెంటనే.. ఏసీబీ అధికారుల బృందం కేజ్రీవాల్ ఇంటికి వెళ్లింది. అంతకు ముందే ఆప్ అభ్యర్థులు అంతా అక్కడకు చేరుకోగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. దర్యాప్తునకు హాజరుకావాలని ఏసీబీ బృందం నోటీసులు సైతం ఇచ్చింది. ఇక.. కేజ్రీవాల్ ఇంట్లో ఏసీబీ దర్యాప్తుపై ఆప్ న్యాయవాదులు ఆందోళనకు దిగారు. ఏసీబీ అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు కేజ్రీవాల్ తరపు న్యాయవాది రిషికేష్‌కుమార్. ఏ రూల్ ప్రకారం కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ అధికారులు వచ్చారని ప్రశ్నించారు. కేజ్రీవాల్ ఇంట్లోకి ఏసీబీ రావడం చట్టవిరుద్ధం అన్నారు. దర్యాప్తు సంస్థలను కొందరు కామెడీగా మార్చేస్తున్నారని ఆరోపించారు కేజ్రీవాల్ తరపు న్యాయవాది రిషికేష్‌కుమార్. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ డ్రామా చేస్తున్నారని ఆరోపించారు ఆమ్‌ఆద్మీ ఎంపీ సంజయ్‌సింగ్. ఇప్పటివరకు 16 మందికి పైగా ఆప్ అభ్యర్థులకు బీజేపీ నుంచి ఫోన్లు వచ్చాయన్నారు. బీజేపీ కొనుగోలు వ్యవహారంపై %ూజదీ% చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సంజయ్‌సింగ్. కాగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనున్నాయి.. ఫలితాలకు కొన్ని గంటల ముందు.. రాజకీయం మరింత హీటెక్కింది..

# చేసిన పని చెప్పుకుందాం..

## రాహుల్, ఖార్గేలతో భారీ సభలకు కాంగ్రెస్ ప్లాన్..!

**ఆగస్టు 1, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను నియమించింది తెలంగాణ సర్కార్. క సభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌కు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది.**

మూడు దశాబ్దాల వర్గీకరణ పోరాటానికి ముగింపు పలుకుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటన కూడా చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమగ్ర కుల సర్వే నిర్వహించి, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ)లో ఉప వర్గీకరణను అమలు చేసేందుకు చారిత్రాత్మక చొరవ తీసుకున్నందుకు కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ అభినందించింది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన విషయం ప్రజలకు చేరవేసేలా కాంగ్రెస్ అధినాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఎస్సీ వర్గీకరణపై మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదిక రూపొందించింది. ఏక సభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌కు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మూడు గ్రూపులుగా ఎస్సీ వర్గీకరణ చేస్తూ.. కేబినెట్ సబ్ కమిటీ, ఏకసభ్య కమిషన్ ఇచ్చిన ప్రతిపాదనలకు సభ్యులంతా మద్దతు తెలిపారు. గ్రూప్-1లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగాల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను చేర్చారు. వారికి ఒక శాతం రిజర్వేషన్ ప్రతిపాదించారు. గ్రూప్-2లో మాదిగలతో పాటు 18 ఉపకులాలను చేర్చారు. వీరికి 9శాతం రిజర్వేషన్ ప్రతిపాదించారు. గ్రూప్-3లో మాలలతో పాటు 26 ఉప కులాలు చేర్చారు. వీరికి 5శాతం ప్రతిపాదించారు. మొత్తం 15శాతం రిజర్వేషన్ మూడు గ్రూపులుగా విభజించింది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌కు తెలంగాణ శాసనసభ, శాసన మండలి ఆమోదం తెలిపాయి. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో సీఎం ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని.. దేశంలోనే వర్గీకరణ అమలుచేసే మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించిన ఏకసభ్య కమిషన్ వర్గీకరణ చేయాలని



సిఫారసు చేసిందని అన్నారు. అమలుపై ప్రతిపాదనలు చేస్తున్నానని వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ భేటీకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వేపై మీటింగ్‌లో ఆరు గంటలపాటు సుదీర్ఘ చర్చ జరిగింది. కులగణన ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కులగణన చట్టబద్దం అయినా కాకపోయినా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు బీసీలకు కేటాయించే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారితో కలిసి పని చేయాలన్నారు. రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృతి చేయాలన్నారు. ఈ పథకాలకు లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు సీఎం రేవంత్. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికల్లో వీలైనన్ని గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని ప్రజాప్రతినిధులకు మార్గనిర్దేశం చేశారు ముఖ్యమంత్రి. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే ప్రజలకు చేస్తున్న మంచి పనులను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్ళేలా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఫిబ్రవరి నెలలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించేలా ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో నిర్వహించే సభలకు అధినాయకత్వాన్ని కూడా ఆహ్వానిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై మెదక్ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని.. ఈ బహిరంగ సభకు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తామన్నారు. అలాగే, సూర్యాపేటలో బీసీ బహిరంగ సభకు రాహుల్ గాంధీని తీసుకువస్తామని టీపీసీసీ చీఫ్ తెలిపారు. న్యూఢిల్లీలోని పార్టీ నాయకత్వాన్ని సంప్రదించిన తర్వాత వేదికలు, తేదీలను నిర్ణయిస్తామన్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన మార్పును అణగారిన వర్గాలకు వివరించడానికి ఇది ఒక అవకాశమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. ఇదిలావుంటే, తెలంగాణ 1997 నుండి SC వర్గీకరణ కోసం డిమాండ్ ఉంది. 1997లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ , షెడ్యూల్డ్ కులాలలోని మాదిగ, దాని ఉప కులాలకు మరిన్ని ప్రయోజనాలను కోరుతూ ఉద్యమానికి నాయకత్వం వహించారు. అప్పటి నుండి తెలుగు రాష్ట్రాల్లో SC వర్గీకరణ డిమాండ్ పెరుగుతూ వచ్చింది.

### 12వ తేదీ వరకు బీసీ కార్పొరేషన్ రుణాల

## దరఖాస్తు గడువు పొడిగింపు



**దేవనకొండ ఫిబ్రవరి 07సూర్య న్యూస్ :** బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 12వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో సూర్య నారాయణ శుక్రవారం ప్రభాతవార్తకు తెలిపారు. బీసీ కార్పొరేషన్ రుణాల కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ ఒక కాపీ ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాలన్నారు. అలాగే కాపు బలిజ తెలగ ఒంటరి కులాల వారు కూడా రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

### మండల వైకాపా నూతన కన్వీనర్లుగా...

## నాగూర్ ఈశ్వర్ రెడ్డి,రామకృష్ణ నాయక్

**పామిడి ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2024 లో ఓటమి చెందిన తర్వాత రాష్ట్రంలో





ప్రతి ఒక్క నియోజకవర్గం మండలంలో కమిటీలు మార్చాలని వెంటనే అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణ కన్వీనర్ గా నాగూర్ ఈశ్వర్ రెడ్డి, రూరల్ కన్వీనర్ గా రామకృష్ణ నాయక్ ని అధిష్టానం అవకాశం కల్పించింది పట్టణ రూరల్ కన్వీనర్లు నాగూర్ ఈశ్వర్ రెడ్డి రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడితే కచ్చితంగా పదవులు వస్తాయని చెప్పేవారు కానీ దానికి మేమే నిదర్శనం మేము ఎక్కడా కూడా పార్టీకి వెన్నుపోటు పొడిచకుండా మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి మాట వినుకుంటూ పార్టీ కోసం పని చేశాము కనుక అధిష్టానం మాకు అవకాశం కల్పించినందుకు వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నిరంతరం పార్టీ కోసం పనిచేస్తామన్నారు. ఈ పదవులు రావడానికి మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి, జిల్లా సెక్రెటరీ చెన్నకేశవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### రామయ్య మృతికి సంతాపం వ్యక్తం చేసిన

## సిపిఎం వైసిపి నాయకులు

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలం ఎం.గొల్లపల్లి హరిజనవాడ గ్రామంలో జోరుపల్లి రామయ్య 86 భౌతిక



కాయానికి సిపిఎం నాయకులు కామ్రేడ్ పెంచలయ్య పందికాళ్ళ మనీ వైసిపి నాయకులు లింగం పద్మాకర్ పూలమాల వేసి నివాళులర్పించి రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా పాస్టర్ సామ్యూల్ మాట్లాడుతూ మనిషి జీవితం నీటి బుడగ లాంటిదని క్రీస్తునందు బాప్తిసం రక్షణ పొంది భౌతికకాయాన్ని సాధించిన వాళ్లంతా నిద్రవస్థలో ఉన్నారని వారి నిమిత్తం దుక్కించకుండా ఒకరినొకరు ఓదార్చుకొని ప్రభువు నందు నిరీక్షణ ఉంచాలన్నారు. ఏసుక్రీస్తు ప్రభువు సర్వమానవాళి పాప పరిహార ప్రాయశ్చిత్తబలిగా సిలువమానుపై మానవాళి పాప విముక్తి క్రయ దినముగా సిలోమానుపై శిక్షణ అనుభవించి సమాధి చేయబడి చనిపోయిన వారిలో నుండి మూడవ దినమున సజీవునిగా లేచి పరలోకమునకు ఎలాగైతే వెళ్లాడు అలాగే రక్షణ పొంది భౌతిక కాయం చాలించిన వారు క్రీస్తు నందు నిద్ర వస్తలే ఉన్నారని మాత్రమే గుర్తు ఎరగాలని ప్రభువు నందు నిద్రించిన వారంతా కూడా మరల క్రీస్తు వలే తిరిగి లేచి పరలోకమునకు దేవుని రాజ్యంలోనికి వెళతారన్నారు రామయ్య భూస్థాపితం కార్యక్రమంలో పాస్టర్ సామ్యూల్ హరి పాల్గొన్నారు.


### ప్రార్థించే పెదవుల కన్నా...

## సహాయం చేసే చేతులు మిన్న

**మదర్ తెరిసా స్ఫూర్తితో సేవా కార్యక్రమాలలో ఎస్ఎంసి విద్యాసంస్థలు**

**ముందంజలో నిలుస్తాయి :డొమినిక్ చుక్కా**

**ఏలూరు/దెందులూరు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** నిరుపేదలకు విద్య వైద్య సేవలు అందించేందుకు తమ సంస్థ ఎల్లప్పుడూ ముందంజలో నిలుస్తుందని ఎస్ఎంసి విద్యాసంస్థల




వ్యవస్థాపక, అధ్యక్షుడు రెవ.ఫాదర్ డొమినిక్ చుక్కాఅన్నారు. శుక్రవారం పెదవేగి ఎస్ఎంసి పాఠశాల ఆవరణలో నిరుపేద మహిళలకు కుట్టు శిక్షణ తరగతులు నిర్వహించి వారికి కుట్టుమిషన్లను యుకే కుచెందిన మాన్సిగ్నోర్, రెవ. ఫా. టామ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. పెదవేగిలోని ఎస్ఎంసి పాఠశాలలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు దొమినిక్ చుక్కాయూకే కి చెందిన మోన్ సిగ్నోర్, రెవ. ఫాదర్ టామ్, రెవ. కిత్ లు ఎస్ ఎం సి విద్యా సంస్థల ప్రిన్సిపల్ అవినాష్ రాజుచుక్కా ఆధ్వర్యంలో పేద విద్యార్థినీ, విద్యార్థులకు పదిమందికి సైకిళ్ళు, 10 మంది పేద మహిళలకు కుట్టు మిషన్లు, పేదలకు కూరగాయలు, నిత్యావసరసరుకులు, 25 మందికి నూతన దుస్తులు, దుప్పట్లు, 30 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు 30 బ్యాగులు, పాఠశాలలో విద్యా నభ్యసిస్తున్న30 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు వ్యాయామ దుస్తులను, ఎస్ఎంసి ఆసుపత్రి సిబ్బందికి నూతన యూనిఫామ్ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి విద్యాసంస్థల ప్రిన్సిపల్ అవినాష్ రాజుచుక్కా మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే మదర్ థెరిస్సా ఆశయాల స్ఫూర్తితో పేదలకు వైద్య సేవలు అందించేందుకు గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ ఆసుపత్రిని నిర్మించి విద్య, వైద్య సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంత వాసులకు విద్యతోపాటు సంపూర్ణ ఆరోగ్యానికి కలిగించేందుకు తన కుమార్తె డాక్టర్ తాన్యరాజ్ చేత నూతనంగా ఆసుపత్రిని ప్రారంభించి గ్రామీణ వాసులకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. గ్రామీణుల అభ్యున్నతే తమ లక్ష్యంగా కొనసాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి విద్యాసంస్థల డైరెక్టర్ పావని చుక్కా, విద్యాసంస్థల కోఆర్డినేటర్ గోపాలకృష్ణ (జీకే), పాఠశాల అధ్యాపక సిబ్బంది, ఎస్ఎంసి ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులతల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంతో శ్రీ కొండమీద రాయడు...

# బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 07 సూర్య న్యూస్ :** అనంతపురం జిల్లా కి కూత వేట దూరంలో ఉన్నా విజయనగర సామ్రాజ్యం పాలన నుండి శ్రీకృష్ణదేవరాయల నాలుగో తరం హరి హర బుక్కరాయల తరంలో ఏటా రాయిని బ్రహ్మోత్సవాలు జరుగుతాయి 5 న స్వామివారి ఉత్సవ మూర్తులను సాయంత్రం కొండపైకి తీసుకెళతారు. 6న









బుక్కరాయసముద్రం మండలంలోని శ్రీ కొండమీద రాయుడు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంతో నిర్వహిస్తారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవం గా శ్రీ వెంకటేశ్వర స్వామి వారు ఇక్కడ పూజలు అందుకుంటున్నారు. ఏటా మాఘ మాసంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయి .

**ఆలయ చరిత్ర:-** పూర్వం ఈ దేవరకొండ పై గార్గేయ మహర్షి శ్రీ వెంకటేశ్వర స్వామి కోసం నిత్యం తపస్సు చేయగా స్వామివారు ప్రత్యక్షమయ్యారు మహర్షి కోరికగా ఇక్కడ స్వామివారు వెలసి ఉండాలని కోరారు మహర్షి కోరిక ప్రకారం స్వామివారు ఈశానం వైపు మూలవిరాట్ గా వెలిశారు.ఆ గార్గేయ మహర్షి శిలగా మారి ఇక్కడ ఉన్నారని మాఘ మాసంలో స్వామి వారికి తిరుణాల ఉత్సవాలు నిర్వహిస్తూ వచ్చారు. శిలం రూపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామివారు భక్తులకు దర్శనమిస్తాడు స్వామివారికి ఐదు తలల పామురక్షణగా ఉంటుందని అదేవిధంగా స్వామివారి వెనకాల వైపు నుండి ఒక సొరంగం మార్గం భూగర్భంలో ఉందని పూర్వం ఈ సొరంగం నుంచి శింగనమల మండలంలోని శ్రీ గంప మల్లయ్య కొండకి నడిచి వెళ్లే వారిని కొండ కింద శ్రీ ఆంజనేయ స్వామి క్షేత్రపాలకుడుగా ఉన్నారని పురాణాలు చెపుతున్నాయి.

**5వ నుండి 14 వ తేది వరకు కొండమీద రాయును బ్రహ్మోత్సవాలు..** ఫిబ్రవరి 5 నుండి 14 వరకు కొండమీద ఉదయం 8 గంటలకు దేవరకొండపై పుణ్యాహవచకం , అంకురార్పణ, ధ్వజారోహణం, నిర్వహించి అనంతరం రాత్రి 8 గంటలకు స్వామివారిని పుష్ప పల్లకి సేవ నిర్వహిస్తారు .7 న రాత్రి 8 గంటలకు సింహ వాహనంపై, 8 న శేష వాహనంపై, 9న హనుమద్వాహనంపై, మరియు 10 న గరుడ వాహనంపై, 11 న శ్వేత గజ వాహనంపై , 12 న సూర్యప్రభ వాహనంపై స్వామివారి ఊరేగిసు మధ్యాహ్నం 11.30 గంటలకు మడుగుతేరు సాయంత్రం 4 గంటలకు రథోత్సవం జరుగుతుంది, 13న అశ్వవాహనంపై, 14 న హంస వాహనంపై ఊరేగిస్తారు. వివిధ రాష్ట్రాల నుండి లక్షల సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి వస్తారు.

### స్వచ్ఛా నందిగామ గా తీర్చిదిద్దుతున్న

## మున్సిపల్ కమిషనర్ ఇవి రమణ బాబు

**పరిసర ప్రాంతాలను చూసి హర్షం వ్యక్తం చేస్తున్న నందిగామ పట్టణ ప్రజలు**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపల్ పరిధిలో పలు ఏరియాలో పరియటించి స్వచ్ఛా నందిగామ గా తీర్చుదాం అంటూ మున్సిపల్



సిబ్బంది తో కలిసి మున్సిపల్ కమిషనర్ ఇ వి రమణ బాబు గాంధీ సెంటర్ లో ఉదయం 5.30నిముషాల నుండి సుమారు 7.30 వరకు పలు చోట్లా మున్సిపల్ సిబ్బందితో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ తదుపరి రామన్నపేట రోడ్ లోని డ్రైన్లు బ్లాక్ అయ్యి పలుచోట్ల రోడ్లపైకి డ్రైన్లు వాటర్ ప్రవహిస్తుంటే డ్రైన్ శుభ్రం చూపించడం జరిగింది.మున్సిపల్ పరిధిలో ప్రజలు నిద్ర లేవక ముందే మున్సిపల్ పరిసరా ప్రాంతాల్లో పర్యటిస్తున్న కమిషనర్ ఇవి రమణ బాబు వారి ని చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**పామిడి ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** పట్టణం లో ఉన్నటువంటి జగనన్న కాలనీ నందు




శుక్రవారం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు పామిడి పట్టణంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జరగడం చాలా శుభపరిణామం ఎందుకంటే మొట్టమొదటిగా అమ్మవారిని ప్రతిష్టించాము కనుక కాలనీ నందు అమ్మవారి దర్శించు కోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఏడీసీసీ చైర్మన్ వీరాంజనేయులు నాలుగో వార్డ్ ఓబులేష్ పెద్ద రెడ్డి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

### కాలుష్యపు కాటు నుంచి...

## భూమిని కాపాడుదాం

**మహానంది ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రీన్ కార్ప్స్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ తరపున ఎన్ జి సి కోఆర్డినేటర్ సి చంద్రశేఖర్ రెడ్డి భూమిని మరియు నీటిని




సంరక్షించు కోసం అవగాహన సదస్సును తిమ్మాపురం గ్రామంలో శ్రీ అంకాలమ్మ గుడి లో శుక్రవారం విద్యార్థులకు టీచర్లకు మరియు రైతులకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపు చేయాలన్నారు. నానాటికి నీటి వనరులు తరిగి పోతున్నందున వాటిని పొదుపుగా వాడుకోవాలి భవిష్యత్ తరాలకు ఉపయోగ కరంగా ఉండాలన్నారు. జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ కెవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ భూమి రక్షించుకోవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. భూమి ఒక పెద్ద సహజ వనరుగా భావించి వ్యవసాయం పరిశ్రమలు వ్యర్థ కాలుష్యం నుండి భూమిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వ్యవసాయం అధిక దిగుబడి కోసం విష రసాయన లను అధిక మోతాదులో వాడడం వల్ల భూమిలోని సహజత్వం కోల్పోయి భవిష్యత్తులో పంటలు సరిగా పడకుండా పోతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యర్థాలను వనరులుగా ఉపయోగించి కాలుష్యం తగ్గించి భూమి మీద మనుషుల మఅందరూ పాటుపడాలన్నారునుగడ కొరకు అందరూ పాటుపడాలన్నారు.రసాయన ఎరువులు, పురుగు మందుల్ని విచక్షణారహితంగా వినియోగించడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతున్న విషయం తెలిసిందే. అంతేకాదు%ౌ% భూమిలో ఉత్పాదక శక్తి కూడా తగ్గిపోతోంది. ఫలితంగా భూసారం క్షీణించడం, భూ భౌతిక లక్షణాలు కనుమరుగవడం, పంట నాణ్యత దెబ్బతినడం, దిగుబడి పడిపోవడం, వ్యవసాయం లాభసాటిగా లేకపోవడం వంటి ప్రతికూల పరిణామాలు చోటుచేసుకుంటూ.. రైతన్నను కలవరపెడుతున్నాయి అని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కే. లక్ష్మణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అసిబాను, శైలజ, గ్రామ రైతులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఓఆర్డి అంటే ఇలా ఉండాలి అంటున్న మండల ప్రజలు

**పెదపూడి ఫిబ్రవరి 07సూర్య న్యూస్:** మండలం లో ప్రజలు ఇఓఆర్డి ఏం.ఎస్.ఎన్.రెడ్డి పనితీరుకి శభాష్ అంటున్నారు మండలం లో దోమల బెడద వుంది అంటూ వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో తెల్లవారకుండానే రోజుకు ఒక్కొక్క గ్రామం చేరుకొని పారిశుధ్య సిబ్బంది పనితీరు పరీక్షిస్తూ తగుసూచనలిస్తున్నారు అది చూస్తున్న గ్రామాల ప్రజలు ఇఓఆర్డి బాధ్యతలు అంటే ఇలా వుంటాయా అని ఆశ్చర్యపోతున్నారు. ఇంతకు ముందు వున్న ఇఓఆర్డి లు ఎవ్వరూ ఆఫీసు కి మాత్రమే పరిమితం అయ్యేవారని అనుకుంటున్నారు. పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం గొల్లల మామిడాడ లో తెల్లవారు జామున పంచాయతీ విస్తరణాధి కారి ఏం.ఎస్.ఎన్.రెడ్డిపారిశుధ్య సిబ్బందికి కొన్ని సూచనలు ఇచ్చి డ్రై వెస్ట్ మొత్తం పారిశుధ్య సిబ్బంది తో ఎత్తించి గ్రామం అంత శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందరు చెత్తడబ్బాలు ఉపయోగించాలని భూమి లో కలిసి పోయే పదార్థాలు అనగా కిచన్ వెస్ట్ పువ్వులు ఆకులు మిగిలిన ఆహార పదార్ధములు గేదెల వద్ద పేడ కసువు మొదలగునవి. తడి చెత్త అని పొడి చెత్త అనగా ప్లాస్టిక్ లు గాజులు సీసాలు మొదలగు భూమిలో కలువని వాటిని వేరే చెత్త డబ్బాల్లో వేసి క్లాపమిత్రాలకు అందించాలని గ్రామ ప్రజల్ని కోరారు ఇందువల్ల గ్రామాలు పరిశుభ్రంగా మారతాయని ఆయన అన్నారు.తడిచేత్త తో వర్మీ కంపోస్ట్ తయారు చేసి పంచాయతీ కి ఆదాయం చేకూర్చావచ్చని పొడి చెత్తను రిసైకిల్ చేయడానికి అమ్మవచ్చని ప్రస్తుతం పంచాయతీ



రాజ్ కమీషనర్ వారు ఒక్క బృహత్తరమైన ప్రణాళిక అమలు చేయబోతున్నారని అది ఏమిటి అంటే ప్రతి ఇంటిలోను ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ వారితో కిచెన్ వెస్ట్ రోజు వారీగావేయుటకు ఒక పెద్ద గొయ్యి త్రవ్వించి అందులో ఎవరికి వారు వర్మీ కంపోస్ట్ తయారుచేసుకుని వారికీ ఏమాత్రం స్థలం వున్నా అందులో గార్డెన్ వేసుకొని ఈ వర్మీకం పోస్ట్ ను అందులో వేసుకొని ఆరోగ్య కరమైన ఆకుకూరలు కాయగూరలు పండించు కోనేలా ఆ గార్డెన్ కు ఇంజనిరింగ్ అసిస్టెంట్స్ తో వంట గదిలో వాడకం అయినా గ్రే వాటర్ ను పైప్ లైన్ ద్వారా తరలించే ఏర్పాటు



మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్స్ తోగార్డెన్ పెంపుదల పై అవగాహన కార్యక్రమాలు చేపట్టే విదంగాను ప్రణాళిక రుపొందిస్తున్నారని.స్థలంలేని వారు రూఫ్ గార్డెన్ ప్రిపేర్ చేసుకువచ్చు. డ్రైవెస్ట్ మాత్రంక్లాప్ మిత్రాలు షెడ్ వద్దకు తీసుకు వెడతారని ఇందువల్ల గ్రామాలు ఆరోగ్యవంతముగా తయారై ప్రతి గ్రామము దోమలు రోగాలు లేకుండ ఆనంద మయం అవుతుందని ప్రభుత్వం భావిస్తోందని ఇందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

సూర్య

శనివారం 08 ఫిబ్రవరి, 2025

## నులిపురుగుల నిర్మూలనకు కృషి చేయాలి

**ఎంపిడిఓ కుళాయమ్మ సంబంధిత పోస్టర్లు విడుదల**

**వేంపల్లె ఫిబ్రవరి 07సూర్య న్యూస్:** నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎంపిడిఓ కుళాయమ్మ తెలిపారు. శుక్రవారం ఎంపిడిఓ



కార్యాలయంలో టాస్కోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నులి పురుగుల నిర్మూలనకు సంబంధిత పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ ఈనెల 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఈనెల 17న మాఫ్ అప్ డే లో గైర్హాజరైన పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి మాట్లాడుతూ 1-19 ఏళ్ల వయసు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు మండల వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు ఇచ్చేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి పిహెచ్సి హెచ్ఇ షఫిఉన్నిషా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

### సమాజంలో ఆదర్శనీయులుగా

## చేసేది చదువే: జయన్న

**గుంతకల్లు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్ :** సమాజం లో ఎంతోమంది ని ఆదర్శనీయులుగా చేసేది చదువే అని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న





తెలిపారు. అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల కురుగుంట లో విద్యార్థులకు సరస్వతి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయన్న హాజరయ్యారు. ప్రిన్సిపాల్స్ నాగ జ్యోతి మరియు యన్.సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన జీవన వికాసానికి నిచ్చెన వేసే నిత్య అక్షర కార్మికులు గురువులు మరియు నేటి పోటీ ప్రపంచంలో మనుగడ సాగించడానికి ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని నూతన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని తెలిపారు. 10వ తరగతి మరియు ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ ఇస్తూ పరీక్షలంటే భయం వీడాలి మరియు చిన్న వయసు నుంచే కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతర శ్రమ పట్టుదల కృషి ఉంటే మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అవకాశం ఉంటుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ వసుంధర, మరియు అనంతలక్ష్మి, మహాలక్ష్మి, భారతి మిగిలిన అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

**: పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు**

**ధర్మవరం ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన రావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్




జేవి. సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ జిల్లా ఎంప్లాయి మెంట్ షబ్ సంయుక్త దీపక్ రెడ్డి, సీడ్ ఆప్ చైర్మన్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగానే నియోజకవర్గంలోని జాబ్ మేళా ను నిర్వహించడం సంతోషదాయకంగా ఉందని తెలిపారు. ఈ జాబ్ మేళాకు మూడు కంపెనీ ప్రతినిధులు హాజరు కావడం జరిగిందని, 112 మంది ఇంటర్వ్యూలకు అభ్యర్థులు హాజరు కాగా అందులో 52 మంది వివిధ కంపెనీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి ప్లేస్మెంట్ అధికారి తేజ కుమార్, సి టాప్ డిపిటిఎమ్ నారాయణస్వామి, ఏపీ స్టేట్ సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్సిబ్బంది, సీడాప్ సిబ్బంది, ఎంప్లాయిమెంట్ అధికారి,కళాశాల సిబ్బంది తదితరులు హాజరయ్యారు అని తెలిపారు.

### స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న

## పరిటాల శ్రీరామ్

**ధర్మవరం ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** పట్టణంలోని మార్కండేయస్వామి ఆలయంలో శ్రీ భద్రావతి భావన రుషీంద్రుల కళ్యాణమహోత్సవం వైభవంగా సాగింది. ఈ





కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొ న్నారు. ప్రతి ఏటా పద్మశాలీ కులస్థులు శ్రీ భద్రావతి భావన రుషీంద్రుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం ఆనవా యితీగా వస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం 59వ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పద్మశాలీయులు, ఇతర కులస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామి వారి కళ్యాణం జరిగింది. కళ్యాణం పూర్తయ్యే వరకు శ్రీరామ్ స్వామి వారిని స్మరించుకుంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయనకు ఆలయ మర్యాదలతో శాలువాలు కప్పి సత్కరించారు. మార్కండేయస్వామి ఆలయం ధర్మవరంలో ఎంతో ప్రసిద్ధి చెందిందని.. ఇక్కడ ప్రతి ఏటా కళ్యాణాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. పద్మశాలీయులు ఏ కార్యక్రమం నిర్వహించిన సాంప్రదాయాల ప్రకారం ఉంటుందని.. వారు ఎంతో క్రమ శిక్షణగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిపిస్తుంటారన్నారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు పద్మశాలీయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులు ధర్మవరం ప్రజలపై ఎప్పటికీ ఉంటాయని శ్రీరామ్ ఆకాంక్షించారు.

### కుక్కునూరు మండలంలోని జరిగే

# రవాణా సర్వీస్ స్థానిక లారీలతో చెయ్యాలి

**కుక్కునూరు ఫిబ్రవరి07 సూర్య న్యూస్** స్థానిక లారీలతో మండలంలోని పత్తి,మిరప తదితర రవాణా సర్వీసులు చెయ్యాలని సిఐటియు కుక్కునూరు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో లారీ యూనియన్ కార్మికులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,అనంతరం తహశీల్దార్ కి సమస్యలుతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా సరుకు రవాణా కోసం నిరంతరం అహర్నిశలు,ప్రాణాలు సైతం లెక్క చేయకుండ, ప్రభుత్వానికి మరియు ప్రవేట్ సంస్థలకు ఆదాయం చేకూర్చే లారీ డ్రైవర్లు కుటుంబ పోషణ గడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుక్కునూరు మండలంలో కొంత మంది ఫెర్టిలైజర్స్ యజమానులు బయట లారీలను తీసుకువచ్చి రవాణా చెపిస్తున్నారని, ఎందుకు ఇలా




చేస్తున్నారు అని ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెడుతున్నారని అన్నారు. వీళ్ళు ఇలా చేయడం వలన స్థానికంగా ఉన్న లారీ డ్రైవర్లకు జీవన ఉపాధి లేక,కుటుంబ పోషణ గడవక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే కుక్కునూరు ముంపు ప్రాంతం కావడం పనులు లేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ఇప్పుడు ఉన్న ఉపాధి కూడ దెబ్బతింటుంటే ఎం చెయ్యాలో దిక్కుతోచని స్థితిలో లారీ డ్రైవర్లు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని కుక్కునూరు మండల వ్యాప్తంగా ఎక్కడ రవాణా జరిగిన స్థానికంగా ఉన్న లారీలతో పనులు చేసేలాగా చర్యలు తీసుకుని, లారీ డ్రైవర్ల ఉపాధిని కాపాడాలని సాయికిరణ్ కోరారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి మహమ్మద్ వలిపాషా, నిర్మల వెంకటేశ్వర్లు, అంగిరేకుల వెంకటేశ్వరావు, కట్టెబోయిన మల్లేష్, వెంకటేశ్వరరావు, ఓగిరాల నాగరాజు, కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వితంతువులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**దుత్తలూరు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎద్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డి పాలెం మండలం న్యూ రామచంద్రాపురం గ్రామంలో




గల మహిమ వర్షిప్ సంఘ కాపరి జాషువా డానియల్ గారి సమాచారం మేరకు శుక్రవారం వితంతువులుకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, పాస్టర్ జాషువా దానియేలు అందించిన సమాచారం మేరకు ఈరోజు నిరుపేద వితంతువులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశామని అన్నారు. అలాగే గత కొన్ని సంవత్సరాలుగా ఈఎంసీ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నామని, ఈ 2025వ సంవత్సరంలో కూడా దేవుని యొక్క కృపతో మరెన్నో కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం పాస్టర్ ఇస్సాకు, పి ఎడ్వర్డ్ నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి జాషువా డానియల్, బ్రదర్ రవి పాల్గొన్నారు.

## ఏఎన్ఎం జమాయమ్మకి ఘణ సన్మానం

**ఉదయగిరి ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** ఉదయగిరి మండలం గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని తిరుమలాపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో పని చేస్తున్న



ఎంపీహెచ్, ఏఎన్ఎం జమాయమ్మకి గణతంత్ర దినోత్సవం రోజు జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం గండిపాలెం ఫోర్త్ వాటర్ డిస్ట్రిబ్యూటర్ అంబటి బ్రహ్మారెడ్డి, చింతనబోయిన బాలకృష్ణ, బాలిబోయిన చిన్నయ్య, గాండ్ల వెంగళరావు చేతుల మీదుగా జమాయమ్మకి పూలమాలలతో మరియు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మన్సూర్ అలీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జ్యోతి, సీనియర్ పైలెట్ ముజీబ్, డీఈవో హమీద్, ఏఎన్ఎం యాలేశ్వరమ్మ, మరియు ఆశాలు, తిరుపతమ్మ, సీనమ్మ పాల్గొనడం జరిగింది.

## ప్రగడవరం రైతులకు కరెంటుతో కష్టాలు

**ఏలూరు/చింతలపూడి ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో విద్యుత్ శాఖ సిబ్బంది కొరత వల్ల ఇబ్బంది పడుతున్న రైతులు. ట్రాన్స్ఫార్మర్లు



ఫీజు పోయి నప్పుడు వేయడానికి సిబ్బంది కొరత వల్ల గంటల తరబడి సమయం పడుతుందని రైతులు వాపోతున్నారు. త్రి ఫేస్ కరెంటు రాత్రి సమయంలో ఇవ్వడం వల్ల రైతులు తోటలో నీళ్ళు కట్టుకోవడానికి విష సర్పాలు ఉండటంవల్ల రాత్రి సమయంలో నీరు కట్టుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క మొక్కజొన్న పైరు కండి తయారయ్యే సమయం కావడంతో నీరు లేక పంట వాడిపోతుందని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది కేవలం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరుగుతుందని ఇప్పటికైనా చింతలపూడి శాసన సభ్యుడు సొంగ రోషన్ కుమార్ దీనిపై స్పందించి, పగటిపూటకరెంటు సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

### ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన

## అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి

**ఏలూరు /దెందులూరు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్.** దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి అమ్మవారి 68వ వార్షికోత్సవాలలో 4వ రోజు సందర్భంగా, అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. 4వ రోజు తిరునాళ్ల మహోత్సవాల లో భాగంగా బాయ్స్ ఆర్కెస్ట్రా నిర్వహణలో ప్రముఖ సినీ గాయని ఉమా నేహా ప్రత్యేక సంగీత కార్యక్రమం యువతను ఉర్రూతలూగించింది. భక్తుల కాలక్షేపం కోసం ఆలయ కమిటీ ఏర్పాటు చేసే ఈ కార్యక్రమాలను కుటుంబ సమేతంగా వీక్షించి ఆనందాన్ని పొంది అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని,కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఈ ప్రత్యేక సంగీత సాయంత్రాన్ని ఆస్వాదించాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.



### ఘనంగా అంబేద్కర్ సతీమణి రమాబాయి

## 128వ జయంతి వేడుకలు

**అశ్వాపురం ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని కాల్వ బజార్లోని మాల జన సమితి పెనపాక నియోజకవర్గం అధ్యక్షులు శెట్టి సురేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సతీమణి రమాబాయి 128వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి.



ఈ సందర్భంగా శెట్టి సురేష్ మాట్లాడుతూ విశ్వమాత అమ్మ రమాబాయి అమ్మ అంటే త్యాగం, అమ్మ అంటే ఒక పోరాటం, నలుగురు బిడ్డలని పోగొట్టుకొని అంబేద్కర్ చేసిన అంటరానితనం బడుగు బలహీన వర్గాల కోసం చేసిన పోరాటంలో తనకు మద్దతుగా నిలిచారని కొనియాడారు. ఈ రోజుల్లో మహిళలందరూ ఆమె ఆదర్శంగా తీసుకోవాలని, కోరినారు. ఈ కార్యక్రమంలో జూపల్లి దుర్గ కుమార్, శెట్టి యానుష్, రాజేష్, సుశీల, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

### ఉభయ గోదావరి జిల్లాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై

## ఎన్డీఏ నేతలతో మంత్రి నారాయణ సమావేశం

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 07సూర్య న్యూస్** సమావేశంలో హాజరైన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్ లు, అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్లు ,నియోజక వర్గ ఎన్నికల పరిశీలకులు ఎన్డీఏ నాయకులు, ఎన్డీఏ ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచనలు ఎమ్మెల్యేలు,నాయకులు తమ తమ నియోజకవర్గాలలో పూర్తి స్థాయిలో ఓటింగ్ పడేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచనలు ఉభయగోదావరి



జిల్లాలో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో క్వీన్ స్వీప్ చేశామని మరోసారి ఆ ఫలితాలు రిపీట్ అవ్వాలని తెలిపారు. తమ కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల కాలంలో మంచి ప్రభుత్వంగా నిరూపించుకుంది. నిరుద్యోగులకు ఉద్యోగుల కల్పన కోసం అనేక కంపెనీలను ప్రభుత్వం తీసుకొచ్చిందన్న మంత్రి నారాయణప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను మరింతగా పట్టభద్రులలోకి తీసుకువెళ్లాలని తెలియ చెప్పారు.

# హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు భద్రం

**ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి...డి.ఎస్.పి మురళినాయక్ అధ్వర్యంలో పోలీసుల అవగాహన ర్యాలీ**

**పులివెందుల ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్ పిలుపునిచ్చారు. కడప జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం పోలీసులు హెల్మెట్ ప్రాధాన్యత వివరిస్తూ పులివెందుల పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నుండి శ్రీనివాస హాల్, ఓల్డ్ గంగిరెడ్డి హాస్పిటల్, పూలంగళ్ళ సర్కిల్, పాత బస్ స్టాండ్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు పూలంగళ్ళ సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పులివెందుల డిఎస్పి మురళి నాయక్ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. ఈ విచార ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ






ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలియజేశారు దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. పులివెందుల ట్రాఫిక్ సి.ఐ హాజీ వలి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ఎం.వి.ఐ బి.వెంకటప్రసాద్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించని వారిపై కఠినంగా ఎం.వి యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. ఈకార్యక్రమంలో పులివెందుల అర్బన్ సి.ఐ నరసింహులు, రూరల్ సి.ఐ, వెంకటరమణ, లింగాల ఎస్సై మధుసూదన్, రావు తొండూరు ఎస్సై ఓబన్న, సబ్ డివిజన్ ఎస్.ఐ లు, లయోలా కాలేజ్ విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని
# వినియోగించుకోవాలి

**ఎస్.కే.పి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డా" ఎ.లక్ష్మయ్య**

**గుంతకల్లు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో కళాశాలలోని విద్యార్థులకు సి మరియు సి ప్లస్ ప్లస్ నందు సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాఎం ఎ. లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీ యుగములో విద్యార్థులు తప్పనిసరిగా కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని తెలియజేశారు. కళాశాలలో ప్రారంభించిన సర్టిఫికెట్ కోర్సును విద్యార్థులు తప్పనిసరిగా వినియోగించుకొని కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది.వాణిజ్య విభాగా ధిపతి అయిన డాఎం పి.జనార్ధన్ శాస్త్రి మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్ కోర్సు 45 రోజులపాటు కొనసాగుతుందని తెలియజేస్తూ ఇందులో రిజిస్టర్ అయిన విద్యార్థులు ప్రతిరోజు కళాశాల సమయం తరువాత ఈ కోర్సులో పాఠాలు విని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు.






## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులని
# భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

**తేదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి0 7 సూర్య న్యూస్** ఉమ్మడి ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను ఏలూరు నియోజకవర్గంలో స్థానిక శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) నాయకత్వంలో భారీ మెజారిటీ చేకూర్చుదామని టిడిపి ఎస్.సి.సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ విజ్ఞప్తి చేశారు. స్థానిక టిడిపి 3వ డివిజన్ లో కూటమి అభ్యర్థ పేరా బత్తుల రాజశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ బాలాజీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విద్యావంతుడు, సమస్యల పట్ల అవగాహన కలిగి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించేవాడు, శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలపై గళమెత్తి వారి సమస్యలను తీర్చగలిగేవాడు, అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి విద్యార్థులు, ఉపాధ్యాయులు,పట్టభద్రుల నిరుద్యోగ సమస్యలు తీర్చగలిగే సామర్థ్యం ఉన్న పేరాబత్తుల రాజశేఖరంని గెలిపించి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి సహకరించాలని కోరారు.ఓటు మొదటి ప్రాధాన్యత 1 నెంబర్ తో వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. విద్యావంతులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని రాష్ట్ర భవిష్యత్తును రక్షించేందుకు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు.ఈ సమావేశంలో టిడిపి మూడవ డివిజన్ అధ్యక్షులు చనపతి వెంకటరమణ, కార్యదర్శి జాలా శివశంకర్, గాలి త్రిమూర్తులు, షేక్ రిజ్వానా సుల్తానా బేగం, వీరాబత్తిన వనిత, జనసేన మూడవ డివిజన్ ఇన్చార్జి కొసనం ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.




## ఓవరాల్ ఛాంపియన్షిప్ పొందిన దేవరపల్లి
# భాష్యం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు

**దేవరపల్లి ఫిబ్రవరి07 సూర్య న్యూస్ :** రాజముండ్రి రైల్వే క్రీడామైదానం నందు భాష్యం స్కూల్ ఈస్ట్ జోన్ ఏడు బ్రాంచీల మధ్య జరిగిన బాలికల ఇంట్రా జోనల్ స్పోర్ట్స్ మీట్ రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు, కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, డాడ్జ్ బాల్, షటిల్, రన్నింగ్, కేరమ్స్, చెస్, రన్నింగ్ వంటి వివిధ క్రీడా విభాగాలలో జూనియర్ మరియు సీనియర్ జట్ల మధ్య హెూరా హెూరీగా జరిగిన పోటీలలో దేవరపల్లి 13, రాజమండ్రి దానవాయిపేట 9, బాబానగర్ 3, బొమ్మూరు 2 టినగర్1, జంగారెడ్డి గూడెం 8 కొవ్వూరు1 ట్రోఫీలను సాధించారు. దేవరపల్లి భాష్యం స్కూల్ విద్యార్థులు అత్యధికంగా పద మూడు జట్లు మొదటి స్థానంలో నిలిచి గెలుపొంది పదమాడు ట్రోఫీలను, తొంభై గోల్డ్ మెడల్స్ సాధించి ఓవరాల్ ఛాంపియన్షిప్ పొందారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖ డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్, రాజముండ్రి దిశ మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐకె. మంగళాదేవి, భాష్యం జోనల్ ఇంచార్జ్ వి. ఆంజనేయులు ట్రోఫీలు, మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్స్ ప్రిన్సిపల్స్ పి. హరిబాబు, కె.వి.వి సత్యనారాయణ, పి.దుర్గాప్రసాద్, పార్వతి రెడ్డి, వై. రాహుల్, జె. సూర్యనారాయణ ,పి పేరయ్య నాయుడు,వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## ఘనంగా ఉప్పరాళ్ళు శ్రీ దేవమ్మ అవ్వ
# దేవాలయం ప్రతిష్ట

**కౌతాళం ఫిబ్రవరి07 సూర్య న్యూస్** మండల పరిధిలో ని ఉప్పరాళ్ళు గ్రామంలో శ్రీ దేవమ్మ అవ్వ దేవాలయం నూతన ప్రతిష్ట ఘనంగా జరిగింది గ్రామ పెద్దలు అధ్వర్యంలో దేవాలయం పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు వారికి గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ధని, తుంగభద్ర ప్రాజెక్టు చైర్మన్ టిప్పుసుల్తాన్, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు,ఆర్ టి యస్ కన్వీనర్ దశరధి రాముడు,బిసి సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు,డాక్టర్ సెల్ అధ్యక్షులు రాజానంద్,ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు, ఈరప్ప , నరసప్ప, ఉమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎల్వి ప్రస్తుతీకరణలో తోక వెంకటేష్ సమర్పించు ప్రొడక్షన్ నెంబర్ 1 పోస్టర్ విడుదల

**శ్రీ సిద్దేశ్వర రథోత్సవంలో అలరించిన నూతన సినీ నటులు,నిర్మాత,డైరెక్టర్లు...హెూళగుంద గ్రామంలో రెండు వేర్వేరు సినిమాల డైరెక్టర్లు**

**హెూళగుంద ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో గ్రామీణ ప్రాంత స్థాయిలో ఉంటూ సినీ పరిశ్రమలో అడుగుపెట్టడం ఎంతో అరుదైన విషయం. అలాంటి సినీ పరిశ్రమలో హెూళగుంద ప్రాంతం నుండి హైదరాబాద్ సినీ పరిశ్రమలో మొట్టమొదటిసారిగా అడుగుపెట్టిన గ్రామవాసి తోక వెంకటేష్ సారథ్యంలో డైరెక్టర్ అజయ్ సూర్య ప్రొడ్యూసర్ గా తోక వీరేష్ హెూళగుంద నేపథ్యంలో "కోటలో రాణి" సినిమా యొక్క ప్రొడక్షన్ నంబరు 1 యొక్క పోస్టర్ను శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్, రాజా సిద్ధార్థ గౌడ్, రాజా హరీష్ గౌడ్,మండల ఎస్పై బాల నరసింహులు, తెదేపా కన్వీనర్ తిప్పయ్య, తెదేపా సీనియర్ నాయకులు చిన్న హేట శేషగిరి, అశోక్, సినిమా గోపాల్ రెడ్డి, ఖాదర్, డాక్టర్ చంద్రశేఖర్, దుర్గయ్య తదితరుల చేతులమీదుగా పోస్టర్ను విడుదల చేశారు. ఈ పోస్టర్ విడుదల నిమిత్తం ఇదే గ్రామానికి చెందిన మరో సినిమా బృందం నటీనటులు ఐశ్వర్య ,తిరు, హసన్, తేజ, షామీర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ప్రొడక్షన్ నెంబర్ 1 పోస్టరు విడుదల అనంతరం ఆ చిత్ర బృందం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కూడా సినీ పరిశ్రమను పరిచయం చేస్తూ గ్రామీణ వాసులు కూడా దేనికి తీసిపోరు అన్నచందంగా చిత్ర నిర్మాణం లో తనదైన శైలిగా ముద్ర వేసుకొనేందుకు తమ బృందం మరియు నిర్మాత తోక వెంకటేష్ తోక వీరేశ్లే సాక్ష్యమని సినిమా నిర్మాణం పై వారికున్న పట్టు ఆదర్శమైనదని అన్నారు. ఇప్పటికే సినిమాలోని క్యారెక్టర్ లను హైదరాబాద్ సినీ స్టూడియోలో కలిసి వారందరి సలహా సూచనలు కూడా తీసుకున్నామని త్వరలోనే సినిమాను ప్రారంభిస్తామని అన్నారు. అలాగే సినిమాలో చాలా వరకు సన్నివేశాలు హెూళగుంద మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్ ఇంటిలోనూ, మరియు హెూళగుంద పరిసర ప్రాంతాలలోనే ఎక్కువగా చిత్రం షూటింగ్ ఉంటుందని వారన్నారు. సినిమా ప్రమోషన్కు తమను ముఖ్య అతిథులుగా పిలిచినందుకు మరో సినిమా డైరెక్టర్ హస్సన్, నటీనటులు ఐశ్వర్య,తిరు, తేజ, షామీర్లు తోక వెంకటేష్ చిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ తమ సినిమా ప్రమోషన్కు కూడా తాము సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదేవిధంగా శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త రాజా పంపన్న గౌడ్ మాట్లాడుతూ ఓ సామాన్య వ్యక్తి సినిమా రంగంలో అడుగు పెట్టి, ఓ నూతన సినిమాను నిర్మించటం ఎంతో గొప్ప విషయమని, సినిమా రంగంలో కూడా తమ గ్రామం ఈ విధంగా ప్రాశస్తి పొందటం ఎంతో హర్షించదగ్గ విషయమని చిత్ర ప్రొడక్షన్ నెంబర్ వన్ పోస్టర్ రిలీజ్ కు వచ్చిన వారందరూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ నెంబర్ వన్ చిత్ర బృందం, మరియు తోక వెంకటేష్ కుటుంబ సభ్యులు, బాగోడి రాముడు, గ్రామస్తులు కుమారస్వామి, రంగప్ప, బిజీ హళ్లి వీరేంద్ర, ఎల్లార్తి అర్జున్, మహేష్, సజ్జ సత్యనారాయణ, హెబటం రంగప్ప, ఖాదర్, ఆలూరు వలి, ల్యాబ్ గిరి, తదితరులు పాల్గొన్నారు.









## ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ పిసిసి అధ్యక్షుడు సాకే శైలజనాథ్ వైయస్సార్సీపీలో చేరడంపై ధర్మవరం పట్టణ వైఎస్ఆర్సిపి ఎస్సీ ఎస్టీ విభాగం నాయకులు స్వాగతించారు

**ధర్మవరం ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి నివాసంలో వైయస్సార్సీపి ఎస్సీ ఎస్టీ విభాగం నాయకులో చౌడప్ప మాట్లాడుతూ మాజీ పిసిసి అధ్యక్షుడు సాకే శైలజనాథ్ వైయస్సార్సీపీలోకి రావడానికి స్వాగతిస్తూ ఎస్సీ ఎస్టీ వైఎస్ఆర్సిపి విభాగం తరపున అభినందనలు తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నా ఎస్టీ. నా ఎస్సీ నా బీసీ నా మైనారిటీ అంటూ అణగారిన వర్గాల కోసం పనిచేశాడని అటువంటి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైయస్సార్సీపీలోకి దళితుడైన సాకే శైలజనాథ్ రావడం సంతోషించదగిన పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడప్పతోపాటు కుణుతూరు గోపాల్, అజంతా కిష్ట, బడనపల్లి నారాయణస్వామి. మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు పెళ్ళికానుక 20 వేల రూపాయలు
# అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ


**కాకినాడ /జగ్గంపేట బ్యూరో ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** స్థానిక రావులమ్మ నగర్ లోని జ్యోతుల నవీన్ ఇంటివద్ద జగ్గంపేట గ్రామానికి చెందిన మట్టపల్లి కృష్ణార్జున కుమార్తె కృష్ణలక్ష్మి వసుమతి కిరణ్ నూతన దంపతు లకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందిస్తున్న 20 వేల రూపాయలు పెళ్లి కానుక జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా జ్యోతుల నవీన్ తన సొంత నిధులతో పేద ఇంటి ఆడబిడ్డ వివాహానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నారని వివాహానికి తొమ్మిది రోజులు ముందు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, వేములకొండ జోగారావు, నండ్ల చిరంజీవి, బొండాడ జగన్, గద్దె మారుతి, సుందరం తదితరులు పాల్గొన్నారు.



## హిమ బిందు ఐ టెస్టింగ్ సెంటర్
# ప్రారంభోత్సవం

**ధర్మవరం ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** పట్టణం లో జనాభా రోజు రోజుకీ పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రైవేటు ఆసుపత్రుల సేవలు కూడా చాలా అవసరం అని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హిమ బిందు ఐ టెస్టింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, వైద్యులు పాల్గొన్నారు. టెస్టింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన వాటిని పరిశీలించారు. వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల వారు ప్రజల్ని వ్యాపార కోణంలో చూడవద్దన్నారు. డబ్బు ముఖ్యమే అయినప్పటికీ వైద్యులు సేవా భావంతో ఉండాలని ఆయన సూచించారు. కంటి చూపు విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు సెల్ ఫోన్లకు అలవాటు పడి.. కంటి చూపు దెబ్బతినేలా చేసుకుంటున్నారని ఈ విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీరామ్ అన్నారు.





## తిరుమలగిరి స్వామి వారిని దర్శించుకున్న
# రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రిన్సిపాల్ సెక్రటరీ


**జగ్గయ్యపేట ఫిబ్రవరి 07 సూర్య న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని శుక్రవారం దర్శించుకున్న రాష్ట్ర ఎండోమెంట్స్ ప్రిన్సిపాల్ సెక్రటరీ వినయ్ దంపతులు.. వారికి ఆలయ అర్చకులు రామకృష్ణ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయం చరిత్ర తెలియజేయటం జరిగింది..అనంతరం వారికి స్వామి వారి శేష వస్త్రములు మరియు ప్రసాదం ఆలయ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, కార్యనిర్వాధికారి ప్రసాద్ అందజేయటం జరిగింది.దేవాలయం అభివృద్ధి నిమిత్తం విస్తృతం ప్రచార కార్యక్రమాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా ఆలయ కార్యనిర్వాహణాధికారి వారికి ప్రిన్సిపల్ సెక్రెటరీ తగు సూచనలు చేసి ఉన్నారు.



# సుప్రీంకోర్టు జడ్జిల్లో వర్గీకరణ కావాలి

**చింతా మోహన్,కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**

**కృష్ణా/మచిలీపట్నం ఫిబ్రవరి 07సూర్య న్యూస్** ముఖ్యమంత్రుల పదవుల్లో, లక్షల కోట్ల దేశ సంపదలో, సుప్రీం కోర్ట్ జడ్జిల్లో వర్గీకరణ కావాలి. రావాలి. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో రెండు కులాలే 70 ఏళ్లు పరిపాలించారు. సామాజిక న్యాయం అంటే ఇదా? ఆ రెండు కులాలే అధికారాన్ని చెలాయించడం సామాజిక న్యాయమంటారా??ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం జరిగిపోయిందని నాయకులు సంకలు ఎగరేసుకుంటున్నారు. ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం జరగదు. రాజ్యాంగంలో ఎస్సీ ఉపకులాలను విడగొట్టాలని ఎక్కడా రాయలేదు. అవినీతి లేని సమాజం రావాలంటే, ఆదర్శవంతమైన నాయకులు రాష్ట్రానికి, దేశానికి కావాలి.భారత రాజ్యాంగానికి విరుద్ధంగా సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిలు తీర్పు ఇచ్చారు. అది ఆర్డర్ కాదు. డిజార్డర్. సుప్రీం కోర్టులో 33 మంది జడ్జీలు ఉంటే, అందులో 20 మంది బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి ఉన్నారు. సుప్రీంకోర్టు జడ్జిల్లో వర్గీకరణ తేవాలి. దేశ సంపదను ప్రజలందరికీ పంచాలనే గొప్ప ఉద్దేశంతో ఇందిరా గాంధీ ప్రైవేట్ బ్యాంకులను జాతీయం చేసింది. లక్షల కోట్ల దేశ సంపదలో వర్గీకరణ కావాలి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు బ్యాంకుల రుణాల్లో 50% రుణాలు ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీలు దేశ జనాభాలో 25% ఉన్నారు. కానీ బ్యాంకులు ఇస్తున్న అప్పుల్లో ఒక్క శాతం కంటే తక్కువగా ఇస్తున్నారు. మార్వాడీలకు, గుజరాతీలకు బ్యాంకులో అప్పులు ఇస్తున్నాయి. ఎస్సీ ఎస్టీ ఓబీసీలకు బ్యాంకు రుణాల్లో తీవ్రఅన్యాయంజరుగుతోంది.గుజరాత్ కు చెందిన ఒకాయన 45 వేల కోట్లు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొని, అందులో ఒక్క శాతం కట్టి, మోడీ సహకారంతో 99 శాతం రుణమాఫీ చేయించుకున్నాడు. దేశంలో ధరలు బాగా పెరిగిపోయింది. సామాన్య జనం నిత్యవసర వస్తువులను కొనలేకపోతున్నారు. అన్నింటిపై ట్యాక్స్ లు విపరీతంగా వసూలు చేస్తున్నారు. వాకింగ్ పైన, మొగుడు పెళ్ళానికి ముద్దు పెడితే ఈ రెండింటి పై మాత్రమే పన్ను లేదు.ఎస్సీ వర్గీకరణ పై మిశ్రా కమిషన్ తీరంగా ఖండిస్తున్నాను. వ్యతిరేకిస్తున్నాను. వెంటనే మిశ్రా కమిషన్ను రద్దు చేయాలి. గాంధీ మహాత్మా గాంధీ కావడానికి మచిలీపట్నం కారణమైంది. కానీ బందరు కీర్తి, ప్రతిష్టలు చరిత్రలో అడుగున పడిపోయింది. దేశంలో అంటరానితనం అంటే గాంధీ కి తెలిసేలా చేసింది బందరుకు చెందిన ఆనాటి అంటరాని వారే.సౌత్ ఆఫ్రికాలో కూలి పనులకు వెళ్లిన బందరు అంటరాని వారి నుంచి గాంధీ అంటరానితనం గురించి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆయన ఇండియా కొచ్చి, దేశానికి స్వతంత్రం, అంటరానితనం నిర్మూలన పై దేశమంతా పర్యటించారు.మహాత్మా గాంధీ, నెహ్రూ, కాంగ్రెస్ పార్టీ కృషి వల్ల అంటరానితనం కొంతవరకు తగ్గించగలిగాము. అంబేద్కర్ రాజ్యాంగ రచన ఆలోచన గాంధీదే. గాంధీ,నెహ్రూ, అంబేద్కర్ తెలివితేటలు వల్ల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీలకు 15% రిజర్వేషన్లు ఇచ్చింది. సోనియా గాంధీ, అర్జున్ సింగ్ కృషి వల్ల వెనుకబడిన వర్గాలకు 27% రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో కల్పించబడింది.దళిత విభజన కుట్ర పూరిత ఆలోచన ఈ కారణంగానే రాష్ట్ర విభజనకు దారితీసింది.



# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**కొప్పుల రాజు**


**నెల్లూరు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** ఏఐసీసీ పిలుపుమేరకు రాజ్యాంగ పరిరక్షణ సదస్సు సిడబ్ల్యుసి శాశ్వత సభ్యుడు కొప్పుల రాజు( రిటైర్డ్ ఐఏఎస్ ) ఆధ్వర్యంలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం ఇందిరా భవన్ లో ఘనంగా జరిగింది. అనంతరం కొప్పుల రాజు మాట్లా డుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతావని ని సమైక్యంగా ఉంచిన ఘనత రాజ్యాంగం అని అటువంటి రాజ్యాంగాన్ని ప్రసాదించిన రాజ్యాంగ నిర్మాతలను అగౌరవంగా తూలనాడుతూ హేళనగా పార్లమెంట్లో మాట్లాడడం బిజెపి దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. రాజ్యాంగం లోని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతత్వం కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలోని అన్ని వర్గాలపై ఉందని రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు, దాని గొప్పతనాన్ని గ్రామ మండల స్థాయికి తీసుకువెళ్లేందుకు రాహుల్ గాంధీ ఈ ఏడాది పాటు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారని అన్నారు. ఓ బి సి రాష్ట్ర అధ్యక్షుడు సొంటి నాగరాజు మాట్లాడుతూ దేశ సంపదంత కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమైనదని అన్నారు. పేదరికం నిరక్షరాస్యత నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ 10 సంవత్సరాల ఎన్డీఏ పాలనలో ప్రజలు భయాందోళనకు లోనవుతున్నారని రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు మస్తాన్ వలి అన్నారు. డిసిసి అధ్యక్షుడు దేవకుమార్ రెడ్డి అధ్యక్షతన ఇందిరా భవన్ వన్ లో జరిగిన కార్యక్రమమునకు విద్యార్థులు, యువకులు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగానికి బిజెపి మరియు ఆర్ఎస్ఎస్ నుండి కలిగే ప్రస్తుతముప్పుపై ప్రజలందరికీ అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఢిల్లీలో రాహుల్ గాంధీ చేతుల మీదుగా జనవరి 26 నుండి 2026 జనవరి 26 వరకు ప్రారంభించబడినదని జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం జిల్లా, మండల గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు సంవత్సరం పొడుగునా నిర్వహించబడతాయని డిసిసి తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఉడతా వెంకట్రావు , ఓ బి సి రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు ,యాదవ్ ,జిల్లా ఇంచార్జ్ ఎం గోపాల్ రెడ్డి. రాష్ట్ర నాయకులు నరసింహ, నెల్లూరు సిటీ ఇంచార్జ్ కిరణ్ కుమార్ రెడ్డి, ఫయాజ్ శ్రీనివాసులు రెడ్డి అనిల్ రెడ్డి కళ్యాణ్, గౌస్ మొయిద్దీన్ డాక్టర్ యశోదర,హుస్సేన్ బాషా మోహన్ రెడ్డి లీగల్ సెల్ సుధీర్, మీడియా ఇంచార్జి సంజయ్,మల్లికార్జున్ రెడ్డి, ఇర్ఫాన్, ఓ బి సి జిల్లా చైర్మన్ నరేష్, జిల్లా మైనార్టీ చైర్మన్ రెహమాన్,అల్లావుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ రాజా, సేవాదళ్ సుజాత, నసీమా, భాను, రిజ్వానా, సోనీ, తదితరులు పాల్గొన్నారు.






## మైత్రి పెర్టినెస్ట్ ఆపరేషన్ థియేటర్‌ను
# ప్రారంభించిన ఆదాల

**నెల్లూరు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** నగరంలోని మినీబైపాస్ రోడ్డు అన్నమయ్య సర్కిల్స్ సమీపంలో నూతనంగా నిర్మించిన మైత్రి ఫెర్టినెస్ట్ సంతాన సాఫల్య కేంద్రం అండ్ అడ్వాన్సుడ్ లాప్రోస్కోపిక్ ఉమెన్ కేర్ సెంటర్లో ఆపరేషన్ థియేటర్ ను శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం డాక్టర్ మిధుల శ్రీ గుణపాటి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని ప్రముఖ ప్రముఖులైన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆదాల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా మైత్రి ఫెర్టిలిటీ హాస్పిటల్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈమధ్య లైఫ్ స్టైల్ లో జరుగుతున్న మార్పులపై ఆహార అలవాటులను తీసుకోవాల్సిన జాగ్రత్తల వల్ల సంతాన సాఫల్యం కలగటం లేదని వాటిపైన దిష్టిపెట్టాలని ఆమె తెలిపారు. అందుచేత పెళ్లయిన సంవత్సరాలైనా సంతాన సాఫల్యం పొందలేకపోతున్నారని ఈ లైఫ్ స్టైల్ చేంజ్ మార్చుకోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. దంపతులు తమ హాస్పిటల్ కి వచ్చినప్పుడు ఇద్దరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారికి ఏ విధమైన ట్రీట్మెంట్లు సరిపోతాయో అలాంటి ట్రీట్మెంట్లు చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. నెల్లూరు పరిసర ప్రాంత ప్రజలందరూ హాస్పిటల్ సేవలను ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య పాశం శ్రీనివాస్, యేసు నాయుడు, సిహెచ్ హరిబాబు యాదవ్, మల్లు సుధాకర్ రెడ్డి, కొండేటి నరసింహారావు, కల్లూరు లక్ష్మీరెడ్డి, షేక్ మొయిద్దీన్, పాతపాటి ప్రభాకర్, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు పాల్గొన్నారు.







## నరసింహారెడ్డి మృతికి...
# బిజేపీ నాయకుల నివాళులు

**గోరంట్ల ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** బిజెపి నాయకులు గోరంట్ల వడల చంద్రశేఖర్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు, విషయం తెలుసుకున్న



గోరంట్ల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు ఈశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి,ముంతాజ్, లక్ష్మీ, నరసప్ప,శంకరప్ప, గాండ్ల జె కె.జగన్ మోహన్ లు నివాళులు అర్పించారు, అలాగే వడల చంద్రశేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని...
# కొల్లేరు ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలి

**కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలపై కేంద్ర ప్రభుత్వం తక్షణ జోక్యం చేసుకుని, కొల్లేరు ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. దిల్లీలోని ఇందిరా పర్యవరణ్ భవన్ లో కేంద్ర మంత్రిని ఎంపీ మహేష్ కుమార్ శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. 2025 జనవరి 16న సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో కొల్లేరు సరస్సు ప్రాంతంలో దీర్ఘకాలికంగా నివసిస్తున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్న విషయాన్ని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కోర్టు జారీ చేసిన ఆదేశాలతో 122 గ్రామాలలోని రైతులు, ప్రజల జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని, తరతరాలుగా అక్కడి భూమిపై ఆధారపడిన మూడు లక్షల మందికి పైగా ప్రజల మనుగడను ప్రమాదంలో పడేసిందని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి వివరించారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసుకోకుండా సుప్రీంకోర్టు ఆదేశాలను అధికారులు అమలు చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొల్లేరు అభయారణ్యం ప్రాంతం



నుండి 14,861 ఎకరాల ప్రైవేట్ భూములు, 7,102 ఎకరాల అసైన్డ్ భూములకు సరిహద్దులు పునరుద్ధరించాలని సిఫార్సు చేస్తూ నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ (ఎన్.బి. డబ్ల్యు.ఎల్) మంజూరు చేసిన వెసులుబాటును అమలు చేసే వీలు కల్పించాలని ఎంపీ మహేష్ కుమార్ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎన్‌బిడబ్ల్యుఎల్ మంజూరు చేసిన వెసులుబాటులో పొందుపరిచిన చిత్తడి నేల (పరిరక్షణ మరియు నిర్వహణ) రూల్స్, 2017 మరియు వన్యప్రాణుల రక్షణ చట్టం, 1972 ప్రకారం సరైన సరిహద్దులను నిర్ధారిస్తూ, సుప్రీంకోర్టుకు సవరించిన అఫడవిట్ ను ఫైల్ చేయమని సంబంధిత అధికారులను ఆదేశించాలని, భూముల వాస్తవ స్థితి, బాధిత ప్రజల న్యాయమైన క్లెయిమ్‌లను పరిగణనలోకి తీసుకోవడానికి సుప్రీంకోర్టుకు సవరించిన సమర్పణను దాఖలు చేయడానికి వీలుగా ఫిబ్రవరి నెలాఖరు వరకు కొల్లేరు ధ్వంసం ప్రక్రియపై స్టే కోరాలని, ఈ భూములపై ఆధారపడి జీవిస్తున్న మూడు లక్షల మందికి పైగా ప్రజలు వలసబాట పట్టకుండా రాష్ట్ర ప్రభుత్వ విధాన నిర్ణయం సమర్థవంతంగా అమలు చేసేలా సహకరిస్తూ కొల్లేరు ప్రాంత ప్రజలకు తగిన న్యాయం చేయాలని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. కొల్లేరు ప్రాంత ప్రజల తరపున తాను చేసిన విజ్ఞప్తికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.


## బాల్య దశ నుంచే మంచి దంత అలవాట్లు నేర్పితే
# జీవితాంతం మంచి చిరునవ్వులు మీ సొంతం : డా అడ్డాల

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 07 సూర్య న్యూస్ :** స్థానిక మురళినగర్ కాలనీ లోని అంగన్ వాడి లో చిన్న పిల్లల కు కాకినాడ ఐడిఏ సభ్యుల ఆధ్వర్యాన పేస్టులు, బ్రష్ లు అందచేశారు. కాకినాడ ఐడిఏ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" దంత వైద్యులు, అలాగే దంత పరిశుభ్రత నిపుణులు సహాయకులు దేశవ్యాప్తంగా పిల్లలకు అవసరమైన దంత సంరక్షణను అందించడానికి వారి సమయాన్ని మరియు ప్రతిభను ఉపయోగించాలనిగివ్ కిడ్స్ ఎ స్మైల్ కార్యక్రమాన్ని 2003లో అమెరికన్ డెంటిస్ట్ అసోసియేషన్ రూపొందించిందనిదంతవైద్యులు తమ సిబ్బంది తో కలిసి నోటి ఆరోగ్యం, విద్య, స్క్రీనింగ్‌లు, నివారణ ఆరోగ్యం మరియు చికిత్స వంటి దంత సేవలను పాఠశాలలోని పిల్లలకు అందించడానికి ఇది మంచి రోజని అన్నారు. ఈ కార్యక్రమం మొదట్లో ఫిబ్రవరిలో ఒకరోజు కార్యక్రమంగా ప్రారంభమైందని కానీ ఆ తర్వాత ప్రతి సంవత్సరం జాతీయ కార్యక్రమంగా అభివృద్ధి చెందిందని ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న నలుగురిలో ఒకరికి దంత దంత క్షయం ఉండటం గుర్తించామని అన్నారు. గివ్ కిడ్స్ ఎ స్మైల్ అనేది యాక్షన్ ఫర్ డెంటల్ హెల్త్‌లో ముఖ్యమైన భాగంగా ఉందని ప్రతి ఒక్కరికీ ముఖ్యంగా అత్యంత అవసరమైన వారికి దంత సంరక్షణ అందించడం ద్వారా ఏదైనా దంత ఆరోగ్య సమస్యలుంటే వాటిని అరికట్టటమే మా లక్ష్యం అని తెలిపారు. అనంతరం డా అడ్డాల డా శ్రీవల్లి డా కార్తీక్ అంగన్ వాడి లోని పిల్లలందరికీ దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఏ సభ్యులు అంగన్ వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో తీర్థం పుచ్చుకున్న
# మాజీ మంత్రి సాకే శైలజనాథ్

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ మాజీ మంత్రి పిసిసి అధ్యక్షుడు సాకే శైలజనాథ్ , అనంతపురం డీసీసీ మాజీ అధ్యక్షుడులు ప్రతాప్ రెడ్డి శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం శైలజనాథ్ మాట్లాడుతూ వైఎస్ జగన్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను అన్యాయం చేస్తున్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రజల తరఫున కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాలను ప్రశ్నిస్తూ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అనంత వెంకట్రామిరెడ్డి, వేంపల్లి సతీష్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.విశ్వేశ్వర రెడ్డి, తలారి రంగయ్య, మేరుగ నాగార్జున, పలువురు నాయకులు పాల్గొన్నారు .



## రమాబాయ్ అంబెడ్కర్
# 127వ జయంతి వేడుకలు

**కర్నూలు ఫిబ్రవరి 07సూర్య న్యూస్** జిల్లా లోని స్థానిక బీ క్యాంపు నందు గల యస్సి,యస్టీ,బీసీ,మైనారిటీ, మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ ఆధ్వర్యంలో రమా బాయి అంబెడ్కర్ 127వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగిం ది. ఈ కార్యక్రమానికి మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది. విజయ లక్ష్మి ,రాయలసీమ అధ్యక్షు రాలు భారతమ్మ లు రమబాయి అంబెడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నంది విజయ లక్ష్మీ గారు మాట్లాడుతూ 7 - 2 -1898 న జన్మించిన రమాబాయి 9 సంవత్సరంల వయసులోనే అంబెడ్కర్ తో వివాహం జరిగింది. అప్పటి నుండి అంబెడ్కర్ కు అన్ని విషయాల్లో తోడుగా ఉంటు బాబా సాహెబ్ అంబెడ్కర్ విజయాలకు రమాబాయి కారణమని ఆమె అన్నారు .రమాబాయి తన త్యాగాల పునాదుల మీద బాబాసాహెబ్ ని ఒక మేను పర్వతంగా నిలబెట్టిందని, అంతేకాకుండా అంబెడ్కర్ ఒక్కో విజయం వెనుక రమాబాయి త్యాగాల తాలూకు ఎన్నో గాయాలు ఆమెలో ఉన్నాయని అన్నారు. అంబెడ్కర్ కు ఎల్లవేళలా తోడుంటూ, ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ, ఆయన ఉన్నత చదువుల కోసం తాను ఎన్నో బాధలు అనుభవించిందని, ఇల్లు గడవని స్థితిలో రమాబాయి పిడలకలు అమ్మి కుటుంబాన్ని పోషించడమే కాక అందులో కొంత డబ్బును అంబెడ్కర్ కి పంపించేదని ఆమె అన్నారు. రమాబాయి పేదరికంతో పోరాటం చేస్తూ , ఆ పేదరికం కారణంగా తన సంతానంలో ఒక్కొక్కరుగా చనిపోతున్నా , మొక్కవోని ధైర్యంతో రమాబాయి అంతటి బాధను గుండెల్లోనే దాచుకొని బాబాసాహెబ్ కి ధైర్యాన్ని నూరిపోసేవారని ఆమె అన్నారు. రమాబాయి తన కొడుకు చనిపోయినప్పుడు బాబాసాహెబ్ చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి చూసి తన కొంగును చింపి కొడుకు శవం మీద కప్పి ,తమ పరిస్థితిని ఎదుటివారికి చూపించకుండా జాగ్రత్త పడిన విషయం తెలిస్తే బాబాసాహెబ్ కోసం ఆమె పడిన ఆవేదన ఇట్టే అర్థం అవుతుందని ఆమె తెలిపారు. 9 సంవత్సరాల అతి చిన్న వయసులోనే అంబెడ్కర్ జీవితంలోకి వచ్చిన రమాబాయి 30 సంవత్సరాలు ఆయనతో ఉండి, అంబేద్కర్ అత్యున్నత స్థాయికి ఎదగడంలో రమాబాయిది ఒక ప్రత్యేకమైన స్థానం అని ఆమె అన్నారు. నేటి తరం మహిళలకు రమాబాయి ఆదర్శం అని, రమాబాయి అంబెడ్కర్ అంటేనే పోరాటం, రమాబాయి అంబెడ్కర్ అంటేనే త్యాగంలి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఈరమ్మ,ఎలిశమ్మ, కటికే భానుపద్మావతి, హుసేన్ బీ,దస్తగిరమ్మ,కొమ్ము పెద్దక్క, షేకున్ బి, లక్మేశ్వరి,రంగమ్మ,కన్యాకుమారి లు పాల్గొన్నారు.



**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ను కలిసిన ఆలూరు తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్**

**ఆలూరు రూరల్ ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లాకు నూతనంగా ఎస్పీగా వచ్చిన విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ను శుక్రవారం ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించిం చారు. అనంతరం ఆలూరు నియోజకవర్గం సమస్యలపై చర్చించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పోలీసు న్యాయపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించి నియోజకవర్గంలో శాంతిభద్రతలను కాపాడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు బివిజి టీం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వంలో బలహీన వర్గాలకు సమన్యాయం

**ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ మెంబర్గా ఇంద్రాదేవి ...ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**రాయలసీమ కోఆర్డినేటర్ జనవరి 07 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల జాతులకు సమ న్యాయం జరిగిందని అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారంసంచార జాతుల మహిళా సంఘం ఆఫీస్ నందు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన శ్రీమతి ఇంద్రాదేవి గారి కి ప్రజా సంఘాలు తరపున గొప్ప సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సంచార జాతర సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షు లు మహేంద్ర, న్యాయవాది కోరి చంద్రశేఖర్, పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు జేన్నే మస్తాన్, ఏఐటియుసి నాయకులు ఈశ్వరయ్య, గోసంగి సంఘం నాయకులు విజయ్, వంశరాజ్ సంఘం నాయకులు ఆంజనేయులు, బాల సంతు సంఘం నాయకులు కుల్లాయప్ప, వికలాంగుల సంఘం నాయకులు మోహన్ నాయక్, డానియల్ పాల్గొని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలలో చురుకుగా పనిచేస్తున్నటువంటి ఇంద్ర దేవి గారికి ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్గా అవకాశం కల్పించడం మంచి పరిణామం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు. సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాస్ మాట్లాడుతూ సంచార జాతులు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో అత్యంత వెనుకబడి ఉన్నారని వీరు సమాజంలో భాగస్వామ్యం కాలేకపోతున్నారు అన్నిరంగాల్లో అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు స్థానిక శాసనసభ్యులు జయరాం సెప్టెంబర్ 13వ తేదీ ఇంచార్జాతుల సమ్మేళన సభలో ఇంద్ర దేవి గారికి రవి ఏరియా హాస్పిటల్ లో అభివృద్ధి కమిటీ మెంబర్గా అవకాశం కల్పిస్తామని మాట ఇచ్చి నిన్నటి రోజున ఆమెను నెంబర్ గా ఎన్నుకొని ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించి మాట నిల పెట్టుకున్నటువంటి శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కు ఏపీ సంచార జాతర సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఈ జాతులకు మరిన్ని అవకాశాలు ఇచ్చి భాగస్వామ్యం చేయాలని కోరారు.



### శ్రీ నవ లక్ష్మీ నరసింహ ఆంజనేయ కలశం

# విగ్రహ ఊరేగింపు



**గుత్తి ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** మండల పరిధిలో ని కరిడి కొండ గ్రామంలో నూతన ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా రెండవ రోజు సాయంకాలం నరసింహ స్వామి ఆంజనేయ స్వామి విగ్రహాలు మంగళ వాద్యాలతో భజన చేస్తూ ఊరేగింపుగా గ్రామోత్సవం జరిగింది. ఈ వేడుకలలో స్వామివారికి ఆడపడుచులు హారతులు పడుతూ వేడుకొనడం జరిగినది రాత్రి శ్రీ వీరబ్రహ్మ స్వామి నాటక ప్రదర్శన జరిగినది అనంతరం అన్నదాన కార్యక్రమము జరిగాయి ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసంఖ్య తో కోలాహలంతో కార్యక్రమం జరిగినది.

### స్వర్గీయ గ్రంధి యానాదిశెట్టి కాంస్య విగ్రహ శంకుస్థాపన మహోత్సవంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తో కలసి పాల్గొన్న

# ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** తెలుగుదేశం సీనియర్ నాయకులు ఆర్యవైశ్య ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ శాశ్వత అధ్యక్షులు, మున్సిపల్



మాజీ చైర్మన్, కావలి ఏఎంసీ మాజీ చైర్మన్ స్వర్గీయ గ్రంధి యానాదిశెట్టి విగ్రహ శంకుస్థాపన మహోత్సవంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తో కలిసి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. కావలిలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహ సెంటర్ ప్రాంగణంలో మాగుంట పార్వతమ్మ రోడ్డులో శుక్రవారం గ్రంధి యానాదిశెట్టి కుటుంబ సభ్యులతో కలసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధి యానాదిశెట్టి అభిమానులు, ఆర్యవైశ్య కుటుంబీకులు, కూటమి నాయకులు మరియు ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు.

### రెడ్ ఫ్లస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదానంపై

# అవగాహన సదస్సు

**గుత్తి ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** పట్టణంలో ని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల నందు రెడ్ ఫ్లస్ సంస్థ వ్యవస్థాపకుడు సయ్యద్ షేక్షావలి ఆధ్వర్యంలో రక్తదానంపై



అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుత్తి సబ్ రిజిస్ట్రర్ మహబూబ్ అలీ హాజరయ్యారు. మహబూబ్ అలీ మాట్లాడుతూ 18 సంవత్సరాల దాటిన యువతి, యువకులు, ప్రతి మూడు నెలలకోసారి స్వచ్ఛందంగా రక్తం ఇవ్వచ్చు, రక్తం ఇస్తే ఏమీ కాదు రక్తదానం చేయడం వల్ల బిపి, షుగరు, గుండెపోటు వచ్చే వ్యాధులు అవకాశం తగ్గుతాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం కార్యక్రమానికి వచ్చిన అతిథులకు రెడ్ ఫ్లస్ సంస్థ ద్వారా గణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల హెచ్ఎం ఉషారాణి, సామాజిక కార్యకర్త బండి సత్యనారాయణ,రెడ్ ఫ్లస్ సంస్థ సభ్యుడు రామకృష్ణ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా రమబాయి అంబేద్కర్

# జయంతి వేడుకలు

**హిందూపురం ఫిబ్రవరి 07సూర్య న్యూస్:** స్థానిక గురుకుల కళాశాలలో రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి ని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం




జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుగా రమాబాయి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పిస్తూ ఆదేవిందంగా కార్యక్రమంలో ఏం ఎస్ ఫ్ జిల్లా అద్యక్షులు రవికుమార్ విద్యార్థు లను ఉద్దేశించి ప్రతి ఒక్క విద్యార్థి రమాబాయి అడుగుజాడల్లో నడవాలని,ఆమె చేసిన కృషి నేటి సమాజానికి ఎంతో మంది మహిళలకు ఆదర్శం అని ఇటువంటి మహనీయుల మార్గాల్లో ప్రతి ఒక్కరు నడవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏం ఎస్ ఫ్ జిల్లా అద్యక్షులు రవికుమార్,జైభీమ్ నాయకులు నాగరాజు,రామాంజి తదితరులు పాల్గొన్నారు.

### 45 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు, అండర్ గ్రౌండ్

# డ్రైనేజీ వ్యవస్థకు భూమి పూజ

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** అభివృద్ధి పనులలో భాగంగా కోడూరు పట్టణం పగడాల పల్లి లక్ష్మీ ప్యారడైజ్ ఎదురుగా ఆర్టీసీ బస్టాండు వరకు సిమెంటు రోడ్డు





నిర్మాణానికి ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ , కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి తనయులు ముక్కా విశాల్ రెడ్డి , ముక్కా సాయి వికాస్ రెడ్డి 45 లక్షల అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు పట్టణవాసులు గజమాల శాలువతో సన్మానించారు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి జనసేన నాయకులు సభాపతి వెంకటేష్ శివయ్య గుండాల ఈశ్వరయ్య పి ఆర్ డి ఈ తిప్పన బాల నరసింహులు అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# గోపాలపురం గ్రామానికి మూడు కిలోమీటర్లు మేర గ్రావెల్ రోడ్

### నిర్మాణానికి కంబాల 50,000 వేలు రూపాయలు సహాయం

**తూర్పుగోదావరి /గోకవరం ఫిబ్రవరి 07సూర్య న్యూస్:**








అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతం దేవిపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామం నుంచి మైదాన ప్రాంతమైన గోకవరం మండలం గోపాలపురం గ్రామానికి మూడు కిలోమీటర్లు మేర గ్రావెల్ రోడ్ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 50,000 వేలు రూపాయలు గ్రామస్తులకు అందజేశారు. ఇందుకూరు పేట నుంచి గోపాలపురం రోడ్డు పెద్ద, పెద్ద గోతులు పడి చాలా అద్వానంగా తయారైంది. ఈ రోడ్డులో ప్రయాణించడానికి వాహనదారులు, ప్రయాణికులు, ముఖ్యంగా రైతులు, ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి గోపాలపురం గ్రామానికి చెందిన బలిజ బాబురావు ఆధ్వర్యంలో ఆయా గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్తులందరూ స్వచ్ఛంగా రోడ్డు నిర్మించుకుంటామని, దానికి కావాల్సిన సహకారం అందించాలని కోరగా, స్పందించిన కంబాల శ్రీనివాసరావు అద్వాన రహదారి వల్ల గ్రామస్తులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించి, వారికి నేనున్నానని రోడ్డు పనులు ప్రారంభించమని రోడ్డు నిర్మాణానికి 50,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం గోకవరం సీఎండీ కార్యాలయం వద్ద అందజేశారు. ఇంకా ఏ అవసరం ఉన్నా ముందు ముందు సహాయ, సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఇన్నాళ్లకు కంబాల శ్రీనివాసరావు వల్ల తమ రోడ్డు బాగుపడుతుందని, ఆయా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు పనులను కూడా ఆయా గ్రామస్తులు పనులను మొదలుపెట్టారు.. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యుల బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, గ్రామస్తులు అడపా బ్రహ్మాజీ, సాయి బాబు, రాజు, సూరి బాబు, పల్లయ్య, కే. జయ్ తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మీ కాంతారావు జనరల్ స్టోర్స్ ప్రారంభించిన

# ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి చిన్నా

**కృష్ణా బ్యూరో ఫిబ్రవరి 07సూర్య న్యూస్ :** పెడన మండలం చెన్నూరు గ్రామంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి యెండూరి లక్ష్మీకాంతరావు నూతనంగా






ఏర్పాటు చేసిన లక్ష్మీకాంతరావు జనరల్ స్టోర్సను పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆశీస్సులతో ఏర్పాటు చేసిన లక్ష్మీకాంతరావు జనరల్ స్టోర్స అధినేత లక్ష్మీ కాంతారావు చెన్నూరు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన నిత్యవసర వస్తువులను అతి తక్కువ ధరలకు అందిస్తూ అందరి మన్ననలను పొందుతూ దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసి లక్ష్మీకాంతరావు జనరల్ స్టోర్స్ ని ప్రారంభించిన డా. కొల్లూరికి లక్ష్మీకాంతరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ చెన్నూరు గ్రామ ప్రముఖులు ఎర్రంశెట్టి చంద్రశేఖర్, చెన్నూరు శేఖర్, యెండూరి సుధాకర్, పంద్రాజు లక్ష్మణరావు, ఎర్రంశెట్టి నారాయణరావు, డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### అర్బన్ కేఫ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

# శాసనసభ్యులు బత్తుల బలరాం







**రాజమహేంద్రవరం (సిటీ ) ఫిబ్రవరి 07 సూర్య న్యూస్ :** ఏవీ అప్పారావు రోడ్, సెంట్రల్ ఫార్మసీ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన అర్బన్ కేఫ్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తదుపరి అన్ని రకాల ఫుడ్ ఐటమ్స్ ఒకే చోట దొరికేలా ఏర్పాటు చేసిన అర్బన్ కేఫ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసారు. కేఫ్ లో వ్యాపారం ప్రారంభించిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగు దేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రీ సర్వేను పరిశీలించిన కర్నూల్ ఆర్డీవో

# కిడారి సందీప్ కుమార్

**సి.బెళగల్ ఫిబ్రవరి 07 సూర్య న్యూస్ :** మండలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమానికి పరిశీలించడానికి కర్నూల్ ఆర్డీవో కిడారి





సందీప్ కుమార్ పాల్గొని రీ సర్వే జరుగుతున్న తీరును, పరిశీలించారు. అనంతరం సి.బెలగల్ మండలంలోని గొల్లల దొడ్డి గ్రామంలో ఒక సర్వే నెంబర్ ఆన్లైన్లో ఒక ఒక రైతు వివరాలు అనగా సర్వే నెంబరు మరి ఒకరికి తప్పుగా నమోదు కావడంతో ఆ వివరాలను పరిశీలించడానికి గొల్లలదొడ్డి గ్రామానికి వెళ్ళి పరిశీలించారు. బెలగల్ మండలంలోని వెలగల్ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 817లో రైతులు గొల్ల రామకృష్ణ గొల్ల రమేష్ పొలాలలో సర్వే జరపడానికి టీములుగా ఏర్పడగా ఐదవ టీంమును ఆర్డీవో కిడారి సందీప్ కుమార్ , రెవెన్యూ సిబ్బంది పొలిమేర హద్దులను ఏర్పాటు చేస్తున్నడంతో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ పురుషోత్తముడు, మండల సర్వే యర్ నాగభూషణం, మండలంలో గల వివిధ గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# లాభాల బాటలో వ్యవసాయ మార్కెట్

### లైసెన్స్ కఠిన చర్యలు:మార్కెట్ కమిటీ సెక్రటరీ ఇ.నరేష్

**మహబూబాబాద్ ఫిబ్రవరి 07సూర్య న్యూస్:** లైసెన్స్ పొందకుండా ధాన్యం కొనుగోలు చేయరాదని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇ.నరేష్ అన్నారు. మండల




కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ ను కొత్తపేట, గంధంపల్లి పంచాయతీ పరిధిలో వ్యవసాయ మార్కెట్ లైసెన్స్ కలిగిన వ్యాపారస్తులు లావాదేవీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ఇల్లందు వ్యవసాయ మార్కెట్ చెస్సు ద్వారా బయ్యారం మండలం నుండి 2023-24 సం.లో 23.29 లక్షలు ఉండగా 2024-2025 జనవరి మాసం వరకు 23.33 లక్షలకు చేరి ధాన్యం ద్వారా సెస్ వచ్చినట్లు తెలిపారు .72. 78 శాతం,2025 జనవరి మాసం వరకు వృద్ధిరేటు సాధించినట్లు తెలిపారు. లైసెన్స్ కలిగిన వ్యాపారులు ప్రతిరోజు కొనుగోలు వివరాలు రిజిస్టర్ ద్వారా నమోదు చేసుకొని ఉండాలని, లైసెన్సు కలిగిన వ్యాపారులను కచ్చితంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వ్యాపారస్తులు ఈ విషయాన్ని గమనించి ఆర్థిక లావాదేవీలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సూపర్వైజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు వద్దు అమరావతి ముద్దు

### కర్నూలులో బెంచ్ ఏర్పాటు కు వ్యతిరేకిస్తూ నిరసన ...కోర్టుల విధులను బహిష్కరించి బార్ అసోసియేషన్

**కావలి ఫిబ్రవరి 7 సూర్య న్యూస్ :** కర్నూల్ లో ఏర్పాటు చేయుచున్న హైకోర్టు పర్మినెంట్ బెంచ్ కి సంబంధించి నెల్లూరు ప్రకాశం జిల్లాలను కూడా ఆ యొక్క కోర్టు పరిధిలోకి తీసుకు రావడానికి వ్యతిరేకముగా శుక్రవారం కావలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలి న్యాయవాదులందరూ కావలి లోని అన్ని కోర్టుల విధులను బహిష్కరించి తమ నిరసనను తెలియజేశారు .అలాగే బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో న్యాయవాదుల సమావేశం నిర్వహించారు. ఈ యొక్క సమావేశంలో న్యాయవాదులు మాట్లాడుతూ కర్నూల్ లో ఏర్పాటు చేయుచున్న హైకోర్టు పర్మనెంట్ బెంచ్ ని ఏర్పాటు చేయడం మంచి శుభ పరిణామమే కానీ నెల్లూరు జిల్లా ప్రకాశం జిల్లా పరిధిలోని అన్ని కోర్టులను కర్నూలు ఏర్పాటు చేసే హైకోర్టు బెంచ్ పరిధిలోకి తీసుకురావటం చాలా అన్యాయమని న్యాయవాదులు పేర్కొన్నారు.కావలి నుండి అమరావతిలోని హైకోర్టుకి మూడు గంటలలో చేరుకోవచ్చును కానీ కర్నూలుకు వెళ్లాలంటే కావలి నుండి సరైన రవాణా సౌకర్యం లేదన్నారు. అలాగే సరైన రోడ్డు మార్గం కూడా లేదు అని తెలిపారు. దీనివలన హైకోర్టులో కేసులు దాఖలు చేయాలంటే




ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకుందన్నారు. అలాగే సమయం కూడా ఎక్కువగా పడుతుందని దీనివల్ల న్యాయవాదులు కక్ష దారులు చాలా ఇబ్బందులకు గుడి అవుతారని తెలియజేశారు, కావున ఈ యొక్క సమావేశంలో న్యాయవాదులు అందరూ ముక్తకంఠతో ఖండించచడం జరిగిందనీ తెలిపారు.అలాగే కావలి బార్ అసోసియేషన్ తరపున రిప్రజెంటేషన్ కూడా తయారు చేసి కావలి ఎమ్మెల్యే కి అలాగే నెల్లూరు జిల్లా ఎంపీ కి అలాగే నెల్లూరు జిల్లాలో ఉండే మినిస్టర్లకు న్యాయశాఖ మంత్రి కి న్యాయశాఖ కార్యదర్శి కి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్టర్ జనరల్ కి రిప్రజెంటేషన్ ఇవ్వాలని సమావేశంలో తీర్మానించడం జరిగినది, కావలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ యొక్క సమావేశం జరిగినది,ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మిట్టసల జయప్రకాష్, సీనియర్ న్యాయవాదులు కలికి శ్రీనివాసులు రెడ్డి, ఏం.బాబు, మద్దాల బాబురావు ఎగ్జిక్యూటివ్ నెంబర్లు ఎస్ వి .రాజేంద్రప్రసాద్ టి .మల్లికార్జునరావు ఏ .శ్రీనివాసులు పి వి .రమణారెడ్డి వంటేరు లక్ష్మీనారాయణ రెడ్డి మహిళా న్యాయవాదులు విజయలక్ష్మి,నిరీక్షణ, జ్యోతి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 08 ఫిబ్రవరి, 2025

## శ్రీ నవ లక్ష్మీ నరసింహ ఆంజనేయ కలశం
# విగ్రహ ఊరేగింపు




**గుత్తి ఫిబ్రవరి07సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని కరిడి కొండ గ్రామంలో నూతన ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా రెండవ రోజు సాయంకాలం నరసింహ స్వామి ఆంజనేయ స్వామి విగ్రహాలు మంగళ వాద్యాలతో భజన చేస్తూ ఊరేగింపుగా గ్రామోత్సవం జరిగింది ఈ వేడుకలలో స్వామి వారికి ఆడపడుచులు హారతులు పడుతూ వేడుకొనడం జరిగినది రాత్రి శ్రీ వీరబ్రహ్మ స్వామి నాటక ప్రదర్శన జరిగినది అనంతరం అన్నదాన కార్యక్రమము జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసంఖ్య తో కోలాహాలంతో కార్యక్రమం జరిగినది.

## వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై తిమ్మారెడ్డి

**సి.బెలగల్ ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాల రాకపోకలను తన పోలీస్ సిబ్బందితో తనిఖీ చేసిన సి.బెలగల్





ఎస్సై తిమ్మారెడ్డి వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్ కలిగి ఉండాలని, స్కూటర్పై ప్రయాణం చేసేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి నడపాలని , పరిమితికి మించి వేగంగా వెళ్లకూడదని ఇలాంటి నియమాలను పాటిస్తే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కుటుంబంలో చిన్నపిల్లలకు వాహనాలను ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## హై స్కూల్ విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

### క్రీడలతోనే ఆరోగ్యం - సీఐ రవికుమార్





**మహబూబాబాద్ ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని సిఐ రవికుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడలకు సంబంధించిన క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్ట పడి చదవాలని, ఇష్టపడి వ్యాయామ కార్యక్రమాలు, క్రీడలు, రోజు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర చారి ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను
# ప్రైవేటు ఏజెన్సీల ద్వారా వర్గీ చేయరాదు

### ఏపీ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ అవుట్ సోర్సింగ్ వార్డెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు చింపిరి సుధారాణి

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** ప్రభుత్వ శాఖల్లో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా భర్తీ చేయాలని రాష్ట్ర మంత్రి మండలి




నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని ఏపి మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్స్ ఔట్ సోర్సింగ్ వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సుధారాణి ప్రభుత్వాన్ని కోరారు.. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నియామకాలు జరిపితే, పారదర్శకత లోపించి, నిజమైన మెరిట్ ఉన్న అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందన్నారు., రాజకీయ ప్రమేయం అధికం అవుతుందన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు కాదన్నారు. ప్రభుత్వమే నేరుగా నియామక ప్రక్రియ నిర్వహించి, ఆంధ్రప్రదేశ్ కార్పొరేట్ అవుట్ సోర్సింగ్ సంస్థ ద్వారా ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు.. గతంలో ప్రైవేట్ ఏజెన్సీలకు ఔట్సోర్సింగ్ నియమకాలపైన పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిన చరిత్ర ఉందన్నారు.. పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసే దళారులు తయారయ్యారన్నారు. నియామకాలలో పారదర్శకత, సామాజిక జో న్యాయాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు.ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిలో మార్చి ఆయా డిపార్ట్మెంట్లు నేరుగా జీతాలు ఇవ్వాలన్నారు.

## సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి...

### తెలుగు గంగ ఎస్సి శివప్రసాద్

### తెలుగు గంగ ప్రధాన కాలువలో నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న గంగా అధికారులు

**రుద్రవరం ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా పారుతున్న సాగునీటిని రైతులుపొదుపుగా వాడుకోవాలని తెలుగంగ ఎస్సీ శివప్రసాద్ తెలిపారు. శు



క్రవారం ఆయన తెలుగంగ ప్రధాన కాలువ వెంట నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగు గంగ కాలువ ద్వారా 2000 క్యూసెక్కుల సామర్థ్యంతో నీటి ప్రవాహము పారుతోందన్నారు. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి అవసరాల కోసం గండ్ల ఏరు ను రిజర్వాయర్ పూర్తిగా నింపుతున్నామన్నారు. తెలుగు గంగ ఉప కాలువల ద్వారా పారుతున్న నీటిని రైతులు వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. నీటిని వారాబంధి పద్ధతితో విడుదల చేస్తున్నామన్నారు. ఆయన వెంట ఈ ఈ శంకర్ రెడ్డి, డి ఈ వెంకటరమణ తెలుగు గంగ సిబ్బంది ఉన్నారు.

# జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచండి

### అన్ని ప్రభుత్వ సెక్టార్ల లబ్ధిదారులకు విరివిగా రుణాలు అందించండి

### జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచేందుకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు జిల్లా యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో బ్యాంకు మేనేజర్ల జిల్లా ఓరియంటేషన్ వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, యూనియన్ బ్యాంక్ డీజీఎం సురేంద్ర గౌడ్, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకటరమణ, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డీజీఎం ఉమామహేశ్వర రెడ్డి, సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ కిరణ్ ప్రభు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్ అన్ని బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు జిల్లా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాలు, పర్యాటక రంగం, బలహీన వర్గాల కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర ప్రాథమిక రంగాలకు అధిక ప్రాధాన్యత నిచ్చి రుణాలు విరివిగా మంజూరు చేయడంలో బ్యాంకర్లు ముఖ్య భూమిక పోషించి జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. కోస్టల్ తరహాలో మూడు పంటలు పండించే భూములు నంద్యాల జిల్లాలో ఉన్నాయన్నారు. స్వార్థాన్ని విడనాడి సహాయం చేయాలన్న సత్సంకల్పంతో నిర్దేశిత లక్ష్యం మేరకు అన్ని ప్రభుత్వ రంగాల యూనిట్లకు రుణాలు అందజేసి పేదరిక నిర్మూలనకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. సప్త నదుల సంగమం సంగమేశ్వరం కృష్ణానది




పరివాహక ప్రాంతంలో సాగునీటి కాలువల కింద 5.97 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకుంటారని రైతులకు అవసరమైన సమయంలో జాప్యం చేయకుండా పంట రుణాల మంజూరుకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. గోదావరి జలాలను కూడా కృష్ణా నదికి అనుసంధానం చేసి రాయలసీమ ప్రాంతాన్ని సుభిక్షం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకర్లు సహకారం అందించడంతోపాటు వ్యాల్యూ ఎడిషన్, బ్రాండ్, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో కూడా బ్యాంకర్లు భాగస్వాములు కావాలన్నారు. ఎల్లో ఖర్జూర, అవకాడో, ఆయిల్ ఫామ్, సుగంధ అరటి, డ్రాగన్ ఫ్రూట్ తదితర వాణిజ్య పంటలకు జిల్లాలోని భూములు అనుకూలంగా ఉన్నాయని అలాంటి రైతులని ప్రోత్సహించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఇచ్చే పంటలకు, స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులకు బ్యాంకర్లు చేయూతనందించాలన్నారు. 70 వేల హెక్టార్లలో రైతులు ఒక పంట మాత్రమే వేసుకొని ఖాళీగా ఉంచుతున్నారని సంబంధిత భూములలో సాగు చేసేందుకు రుణాలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న 129 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో కోటి చేప పిల్లలు పెంచుకునే స్థాయికి జిల్లా రావాలని ఇందుకు బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. అధిక పాలను ఇచ్చే గేదె కొనుగోలు చేసే పాడి రైతులకు రుణాలు ఇచ్చి సహకరించాలన్నారు. జిల్లాలో 48 చెంచుగూడాలలో పదివేల మంది గిరిజనులు నివాసం ఉంటున్నారని పీఎం జన్మన్ కింద 527 గృహాలు నిర్మాణం చేసి ఇచ్చేందుకు ఏజెన్సీలు ముందుకు రావాలని ఇందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. పీఎం సూర్య గారు పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 21 పుణ్యక్షేత్రాలను అనుసంధానం చేస్తూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ బ్యాంకర్లు, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. సమన్వయ లోపం ఏర్పడితే లబ్ధిదారులకు నష్టం జరగడంతో పాటు దేశవృద్ధి రేటు కూడా కుంటు పడే అవకాశం ఉందన్నారు. అనంతరం వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు సంక్షేమ శాఖల అధికారులు ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాలు, మార్గదర్శక సూత్రాలను బ్యాంకర్లకు వివరించారు.


## విగ్రహప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే



**తాళ్లపూడి ఫిబ్రవరి 07 సూర్య న్యూస్ :** మండలంలోని బల్లిపాడు గ్రామంలో శుక్రవారం నాడు నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయం లో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు గ్రామ ఆలయకమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన
# గుంతకల్ డీఎన్ అభిరామ్

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్ :** రైల్వేకోడూరు రైల్వే స్టేషన్ ముఖ ద్వారం రామయ్య పురం ఎల్ 87 రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను గురువారం





గుంతకల్ డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి తో కలసి గుంతకల్ డి ఎం అభిరామ్ పరిశీలించారు ఈ సందర్భంగా గతంలో ముఖ ద్వారం రామాయ్య పాలెం ఎల్ 87 సమస్యలను పరిస్కా రించాలని తల్లెం భరత్ కుమార్ రెడ్డి జి ఎం డి ఆర్ ఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు స్పందించిన డి ఎం అభిరామ్ త్వరతిగతిన ఈ పనులను పూర్తిచేసేలా చర్యలు తీసు కుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో బుడుగుంట పల్లి సర్పంచ్ చంద్రశేఖర్ కోడూరు సర్పంచ్ మురిగి శివయ్య, మాజీ ఏపీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర శ్రీనివాసులు ఫరూక్ శంకరయ్య కాంట్రాక్టర్ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో
# 1.ఓ వెర్షన్ ఒక ఫ్లాప్ సినిమా

### రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)

### భ్రమల్లో జీవిస్తున్న జగన్.. అతని మాటలకు వైసీపీ నాయకులే విస్తుపోన్నారు

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 07సూర్య న్యూస్:** వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1.ఓ వెర్షన్ ఒక ఫ్లాప్ సినిమా అని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. ఇప్పుడు మరలా 2.ఓ అంటే ఏంటో చూపిస్తాను. 30 సంవత్సారాలు సీఎంగా ఉంటానని భ్రమల్లో ఉన్నాడని ఎద్దేవా చేశారు. ఇది కూడా రోబో




2.ఓ లాగా అట్టర్ ఫ్లాఫ్ సినిమా అని ఈసారి ఇప్పుడు వచ్చినట్లుగా ఆ 11 సీట్లు కూడా రావని అన్నారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ సీఎంగా ఉన్న సమయంలో జగన్ ఢిల్లీ ఎప్పుడు వెళ్లినా అక్కడ ఎవరెవర్ని కలిశారో ఢిల్లీ పర్యటన వివరాలేంటో ఏనాడు మీడియాకు, ఓట్లు వేసిన ప్రజలకు చెప్పిన సందర్భం లేదని ఎంతసేపు తన కేసులు గురించి మాట్లాడుకుని వచ్చేవాడని మండిపడ్డారు. ఇదంతా చూసినా ప్రజలు 1.ఓ ను పక్కన పెట్టేశారని,ఇప్పుడు మరలా 2.ఓ అంటే ఏంటో చూపిస్తానని చెబుతుంటే వైసీపీ నాయకులతో పాటు ప్రజలు కూడా నవ్వు కుంటున్నారని అన్నారు. జగన్ ఓడిపోయి 7 నెలలు కాలేదు అప్పుడే భ్రమల్లో జీవిస్తున్నాడని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లు ఏనాడు మీడియా ముందుకు రానీ జగన్ ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి గంటల తరబడి మాట్లాడుతున్నాడని గుర్తు చేశారు. జగన్‌ను ప్రజలు తిరస్కరించి కనీసం ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పుడు జగన్ 2.ఓ అంటే అన్నవస్త్రాలతోపాటు ఉన్న వస్త్రాలు పోయినట్లు ఆ 11 సీట్లు కూడా ఉండవని ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో రాష్ట్రానికి ఎంత నష్టం, ప్రజలకు కష్టం జరిగిందో అందరికీ తెలుసని, ప్రజలు సైతం చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారనీ, రాజకీయాల్లో ఎలాంటి విలువలు లేని ఏకైక వ్యక్తి జగన్ రెడ్డి మాత్రమే అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. జగన్ విధానాల వల్ల రాష్ట్రం 25 ఏళ్ల వెనక్కి వెళ్లిందని విభజన తర్వాత నష్టపోయిన రాష్ట్రానికి గత చంద్రబాబు ప్రభుత్వం రాజధానిగా అమరావతిని చేసి, పోలవరం నిర్మాణానికి నిరంతరం కృషి చేసి.. పెట్టుబడులు తీసుకువచ్చారని, తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి దిగిపోయే నాటికి ఏ ఒక్క అభివృద్ధి పని అయినా జరిగిందా అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, మజ్జి రాంబాబు, రెడ్డి మణేశ్వరరావు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, యెనుముల రంగబాబు, మొకమాటి సత్యనారాయణ, గుత్తుల సత్యనారాయణ, వై వీ డి ప్రసాద్, వడ్డాది ఇంద్ర, విన్నం వాసు పాల్గొన్నారు.

# మావోయిస్టు మిలీషియా సభ్యులు అరెస్టు

### మావోయిస్టు దళ సభ్యులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ నర్సిరెడ్డి

**చర్ల ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** మావోయిస్టు ల ఏరివేతలో భాగంగా చర్ల పోలీసులు 4గురు మావోయిస్టులను శుక్రవారం అరెస్టు చేసారు. ఇందుకు సంబంధించి చర్ల సిఐ రాజువర్మ తెలిపిన వివరాల ప్రకారం చర్లమండలం లోని పెద్దమిడిసిలేరు పంచాయితీ పరిదిలోని తాలిపేరు డ్యాం సమీపంలో తిప్పాపురం గ్రామానికి వెళ్లే రహదారిలో చర్ల ఎస్ఐ నర్సిరెడ్డి ఆద్వ ర్యంలో చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, సిఆర్పిఎఫ్ 141 సిబ్బందితో కలసి వాహన తనికీలు నిర్వహిస్తుండగా మారుమూల అటవీ ప్రాంతమైన తిప్పాపురం గ్రామంనుండి 4 వ్యక్తులు (ఇద్దరుఆడ, ఇద్దరు మగ) అటుగావస్తూ పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు చాలచక్యంగా వారిని పట్టుకొని విచారించారు. అలాగే వారి వద్ద ఉన్న పాలిథిన్ సంచిని తనకీ చేయగా వావోయిస్టు పార్టీకి చెందిన కొన్ని కరపత్రాలు ఉన్నాయి, నలుగురు గత కొంతకాలంగా నిషేదిత మావోయిస్టు పార్టీలో దళ సభ్యులుగా పని చేస్తున్నారని సిఐ తెలిపారు. పామేడ్ ఏరియా కమిటీ డివిసి ఐనా సుక్కి ఉడతమల్లు గ్రామంలో ఈ 4గురిని కలిసి కొన్ని సామాన్లు అలాగే కొన్ని కరపత్రాలు ఇచ్చి



తిప్పాపురం గ్రామ సమీపంలో అలాగే చత్తీస్‌గఢ్ బోర్డర్లో వేయమని చెప్పగా వీటిని తీసుకొని వస్తుండగా ఈ నలుగురు వ్యక్తులు అనుమానాస్పందా తిరుగుతూ పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని అరెస్టు చేసినట్లు సిఐ రాజు వర్మ తెలిపారు. పట్టుబడిన నలుగురు మావోయిస్టు దళ సభ్యుల వివరాలు.. చత్తీస్గడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, పోలంపల్లి గ్రామానికి చెందిన గట్టుపల్లి ఊర అలియాస్ సోమన్న, చతిస్గడ్ రాష్ట్రం, సుకుమా జిల్లా చింతల్ నాట్ మొరోపాల్ గ్రామానికి చెందిన ఉంగ , దంతేవాడ జిల్లా, ఆలనర్ గ్రామానికి చెందిన కడితిలక్కే, సుకుమా జిల్లా కొండపల్లి గ్రామానికి చెందిన సోడి సుక్కే ..లని తెపిపారు. ఇప్పటికే అనేకమంది నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు సభ్యులు తమ పార్టీ ప్రజలలో ఆదరణ కోల్పోయిందని గ్రహించి ఈ సిద్ధాంతాలు విజయం సాధించలేమని తెలుసుకొని ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని అనేకమంది పోలీసు వారి సమక్షంలో లొంగిపోవడం జరిగింది పోలీసులు పార్టీ నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలనుకునే వారు స్వచ్ఛందంగా కానీ బంధువుల ద్వారా కానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా పోలీసు ఉన్నతా ధికారులను గాని సంప్ర దించాలని చర్ల సిఐ రాజువర్మ తెలిపారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## కిషోర్ బాలికలు ఫోక్స్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

: సిడిపిఓ నాగలక్ష్మి

**గోపాలపురం ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** కిషోర్ బాలికలు ఫోక్స్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ కే నాగలక్ష్మి సూచించారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ




జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు కిషోర్ వికాసం పై మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నాగలక్ష్మి మాట్లాడుతూ కిషోర్ బాలికలు హక్కులు చట్టాలపై, బాల్యవివాహాలు వలన కలిగే నష్టాలను గూర్చి అవగాహన కల్పిస్తూ, బాలికలు రక్తహీనత లేకుండా సంపూర్ణ పౌష్టికాహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను గూర్చి సూచించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను, విద్య వలన కలిగే ప్రయోజనాలను, బాల బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, సూపర్వైజర్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.


### బిసి మరియు కాపు కార్పొరేషన్ రుణాలు అప్లై చేసుకొనుటకు

## ఫిబ్రవరి 12వ తేదీ వరకు పొడిగింపు

**సి.బెళగల్ ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** మండల ప్రజలకు మండల అభివృద్ధి అధికారి రాణేమ్మ మాట్లాడుతూ మండల ప్రజలు బీసీ మరియు కాపు కార్పొరేషన్లకు అప్లై చేసుకునే వారికి ఒక గమనిక రుణాలను అప్లై చేసుకోవడానికి మొదటగా ఏడవ తారీఖున పూర్తవుతుందని తెలపగా తాజాగా ఆ తారీకును ఈనెల 12 వరకు పొడిగించారని కాబట్టి బిసి కాపు కార్పొరేషన్ల రుణాలకు అప్లై చేసుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు కుమార్తె

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన ప్రముఖులు



**రైల్వే కోడూరు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** తిరుపతి లోని శ్రీ కన్వెన్షన్ నందు మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు ఆహ్వానం మేరకు మాధురి ప్రతిక్ నిశ్చితార్థ వేడుకకు విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బత్యాల యువసేన ,సేవా సమితి నాయకులు పోతురాజు నవీన్ సుమన్ ఎన్డీఏ కూటమి నాయుకులు బలిజ సంఘం నాయకులు పాల్కొన్నారు.

### ఎన్డీయే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులకు

## ఓటు వేయండి

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ గణేష్ కుమార్

**రావులపాలెం ఫిబ్రవరి 07సూర్య న్యూస్ :** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు తమ



మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామ హైస్కూల్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పట్టభద్రులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభ్యర్థించారు. వెదిరేశ్వరం గ్రామంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పోలుపర్తి వెంకట గణేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహనతో పాటు సేవాగుణం ఉన్న వ్యక్తి పేరాబత్తుల రాజశేఖర్ ను మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మనకి ఇచ్చారని తెలిపారు.పట్టభద్రుల సమస్యలపై తన గళాన్ని శాసన మండలలో వినిపించే రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీ తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, గుత్తుల పట్టాభి రామారావు,పాలూరి సత్యానందం,జక్కంపూడి వెంకటస్వామి, సయ్యపురాజు రామకృష్ణరాజు,తోట స్వామి,కాసా సాగర్,సరిపల్లి శ్రీనివాసరాజు, కంఠంశెట్టి శ్రీనివాస్,ముత్యాల బాబ్జీ,సాధనాల శ్రీను,చిట్టూరి శ్రీను,కొప్పిశెట్టి ప్రసాద్, దొడ్డిపట్ల నాగచంద్ర,కుడుపూడి గోవింద్,జాన్ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుందరవల్లి అమ్మ మరణం తీరని లోటు

శ్రీ సత్య సాయి సేవ సమితి

**గోరంట్ల ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** గోరంట్ల, పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలలో అనేక పేద విద్యార్థుల ఆకలి తీరుస్తూ ఒంటరి మహిళలు వికలాంగుల



జీవితాలలో వెలుగులు నింపుతూ పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్య సాయి బాబా అడుగుజాడలలో నడుస్తూ అందరికీ అమ్మగా సుపరిచిత మైన సుందరవల్లి. మధురై క్యాన్సర్ ఆసుపత్రిలో శివైక్యం చెందినారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రశాంతి గ్రామ మునందు శ్రీ సత్యసాయి అక్షర జ్యోతి శిక్షణ కేంద్రం శ్రీ సత్య సాయి టైలరింగ్ సెంటర్ నందు గోరంట్ల .వారి ఆత్మకు శాంతి కలగాలని నిర్వాహకులు శ్రీ దేవాంగ జగదీశ్వర ఆధ్వర్యంలో మౌనం పాటించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్వేత సునీత రామకృష్ణ సులోచన హేమ ఎర్రిస్వామి నరేష్ ప్రేధర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి కాలానికి ముందడుగు నేటి బాలలే

### విద్యార్థులు శ్రద్ధగా చదవండి లక్ష్యాన్ని ఛేదించండి...పేదరికాన్ని జయించడం విద్యతోనే సాధ్యం

### ఏపీ మోడల్ స్కూల్ 12వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** రేపటి కాలానికి ముందడుగు నేటి బాలలేనని, మీరందరూ శ్రద్ధగా చదివి లక్ష్యాన్ని ఛేదించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, విద్య తోనే పేదరికాన్ని జయించవచ్చని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం కలిగిరి మండలం లోని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన 12వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ముందుగా ఘన స్వాగతం పలికారు. అనంతరం భరతనాట్యంతో విద్యార్థులను అధ్యాపకులను, ముఖ్య అతిథులను అబ్బురపరిచారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తూ ఏపీ మోడల్ స్కూల్స్ ఆదర్శ పాఠశాలలు, నవోదయ లాంటి ఎన్నో ఉత్తమ విద్యలను అందించే స్కూల్ లను నెలకొల్పడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి పంచాయతీ పరిధిలో ఎలిమెంటరీ స్కూల్, మరియు హై స్కూల్ లను ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందిస్తున్నారు. గతంలో తల్లిదండ్రులకు ఇప్పటి తల్లిదండ్రులకు ఎంతో వ్యత్యాసం ఉందని విద్య పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధగా ఉన్నారని వారి బిడ్డలను చదివించేందుకు




తల్లిదండ్రులు ఎంత కష్టపడుతున్నారు అన్నారు. కనుక వారి కష్టాన్ని గ్రహించి కష్టమైనా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని తెలిపారు. తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవంగా మెదులుతూ సమాజంలో జరుగుతున్న మంచిని గ్రహించి చెడుకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రధాన రహదారి నుండి స్కూలు ప్రాంగణంలో భవనాల వరకు సిసి రోడ్డు కావాలని ఎమ్మెల్యేని అడిగిందే తనువుగా వెంటనే సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేశారని, ఇటువంటి ఎమ్మెల్యే మనకు దొరకడం మన అదృష్టం అంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం తరపున ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా ఎమ్మెల్యేతో ఫోటోలు సెల్ఫీలు దిగారు. గత సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా మెమొంటోలను అందజేశారు. పండుగ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, భాషిం నరసింహులు, సర్పంచ్ వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు, బొల్లినేని రామా రావు, ఉసా మాలాద్రి, చీమల తాతయ్య, ఇతర నాయకులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 5కె రన్ వేదిక మార్పు..

### జమ్మలమడుగు రోడ్డులోని ఫ్లైఓవర్ వంతెన మీద

### నిర్వాహకులు కొవ్వూరు రమేష్ రెడ్డి

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** ఆదివారం నాడు పట్టణం లో జరగనున్న 5కే రన్ వేదికలో మార్పులు చేసినట్లు నిర్వాహకులు కొవ్వూరు రమేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక



కొవ్వూరు గ్రాండ్ హోటల్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవయవదానంపై అవగాహన పెంపొందించడం కోసం ఈ పరుగు పందాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పురుషుల విభాగంలో ఐదు కిలోమీటర్లు, మూడు కిలోమీటర్లు, మహిళా విభాగంలో మూడు కిలోమీటర్లు, అలాగే సీనియర్ సిటిజన్స్ కొరకు ప్రత్యేకంగా ఒకటిన్నర కిలోమీటర్ పరుగు పందాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మేధావుల సలహా పై క్రీడాకారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని మొదట అనుకున్నా వేదిక కాకుండా ఆదివారం జమ్మలమడుగు రోడ్డులోని ఫ్లైఓవర్ వంతెన వద్ద ఈ పరుగు పందాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. పోటీలో పాల్గొంటున్న క్రీడాకారులు, ప్రజలు ఈ వేదిక మార్పును గమనించి ఆదివారం ఉదయం 6:30 కల్లా వేదిక వద్దకు రావలసిందిగా ఆయన కోరారు. పోటీలు ప్రారంభం, ముగింపు అలాగే అల్పాహారం కూడా ఇక్కడే ఫ్లైఓవర్ వంతెనవద్దే ఏర్పాటు చేశామని, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఈవెంట్ నిర్వహణలో సహకరిస్తున్న వాలంటీర్లు అందరూ ఈ విషయాలు గమనించి ఆదివారం ఉదయం ఆరున్నర గంటలకు వేదిక వద్దకు చేరుకోవలసినదిగా ఆయన కోరారు.

## నడిచి వెళ్లే యాత్రికులకు అన్నదానం

### ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ శ్రీనివాస్

**ఆత్రేయపురం ఫిబ్రవరి 07 సూర్య న్యూస్ :** నేను సైతం స్వచ్ఛంత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన వాహనాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,





జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యానంద రావు మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి నడచి వెళ్లే భక్తులకు ఈ అన్నదాన సదుపాయాన్ని ఏర్పాటు చేసిన సంస్థ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలను ప్రజలకు అందించాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, తోట స్వామి, తాడి మోహన్ రెడ్డి, సేవ సంస్థ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

### బాలికల వసతి గృహంలో ఘనంగా

## రమాబాయి అంబేద్కర్ జయంతి

### అంబేద్కర్ లక్ష్యసాధనలో రమాబాయి కీలక తోడ్పాటు

### ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, కాశి నవీన్ కుమార్

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని స్థానిక






జాంపేటలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి నగర శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని రమాబాయి చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. వసతి గ్రహం లోని బాలికలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం రమాబాయి అంబేద్కర్ జీవితం, ఆమె చేసిన సేవల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లక్ష్యసాధనలో రమాబాయి అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని, కుటుంబ బాధ్యతలతో పాటు అంబేద్కర్ ఆలోచనలకు బలాన్నిచ్చి, ఆయనను సామాజిక న్యాయ పోరాటానికి అన్ని విధాలా మద్దతుగా నిలిచారని అన్నారు. ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని, మహిళలు పురోగమించాలని, సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషించాలని సూచించారు. కాశి నవీన్ కుమార్ మాట్లాడుతూ, రమాబాయి అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆమె అంబేద్కర్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలోని దళితుల హక్కుల కోసం పోరాడి, అంటరానితనాన్ని రూపుమాపిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత చదువులు పూర్తి చేయడానికి, ఉన్నతమైన ఆలోచనలతో పోరాటాలు చేయడానికి ఆయన సతీమణిగా రమాబాయి అందించిన మద్దతు జాతి ప్రజలంతా గర్వించదగ్గరన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి ల, దారా యేసురత్నం, పాము బాబురావు, కప్పల వెలుగు మోత నాగలక్ష్మి, తురకల నిర్మల, ద్వారా పార్వత సుందరి, మర్రి బాబ్జి, సిహెచ్ సుబ్బారావు, కుడిపూడి పార్థసారథి, అద్దాల కుమార్ బాబు, మారే వెంకటేశ్వరావు, పులిదిండి ఆనందకుమార్, టీ ప్రభాకర్ మరియు వసతి గృహ విద్యార్థినులు పాల్గొన్నారు.

# హర.. హర.. శ్రీ సిద్దేశ్వర

### పాహిమాం.. పాహిమాం.. శ్రీ సిద్దేశ్వర పాహిమాం...

### కమనీయం.. రమణియం.. శ్రీ సిద్దేశ్వర రథోత్సవం

**హొళగుంద ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** మండలంలోని పలు గ్రామాల ప్రజలకు కొంగుబంగారంగా నిలిచిన శ్రీ సిద్దేశ్వర స్వామి మహా రథోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా కమనీయం రమణీయంగా జరిగింది. ముందుగా ఆలయ ధర్మకర్త రాజా పంపన్న గౌడ్, శివన్న గౌడ్, రాజా సిద్ధార్థ గౌడ్, హరీష్ గౌడ్, మరియు ఆలయ ప్రధాన అర్చకులు ఆలయంలో ఉన్న శ్రీ సిద్దేశ్వర స్వామి మూలవిరాట్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిలో ఉత్సవమూర్తులను ఉంచి రథోత్సవం వద్దకు చేర్చి రథోత్సవం వద్ద మహా మంగళ హారతి ధూప దీప నైవేద్యాలను భక్తుల కోలాహలాల నడుమ





సమర్పించి ఎదురు బసవన్న గుడి వరకు పల్లకిని తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు. మహా రథోత్సవం సందర్భంగా గ్రామంలోని పలువురు భక్తులు మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున రథానికి ట్రాక్టర్ ద్వారా పెద్దపెద్ద గజమాలను తీసుకువచ్చి రథానికి కట్టి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు అనంతరం ఉత్సవ విగ్రహాలను రథంపై చేర్చి సాయంత్రం చీకటి పడగానే రథంలోని ఉత్సవ విగ్రహాలకు మరో మారు శాస్త్రోక్తంగా పూజలు జరిపి, రథాన్ని భక్తుల కోలాహలాలు జన నీరాజనాల నడుమ, జై సిద్దేశ్వర అంటూ జయ జయ ధ్వనుల మధ్య రథాన్ని వైభవంగా ఎదురు బసవన్న గుడి వరకు చేర్చి అక్కడ నుండి తిరిగి రథం యథా స్థానానికి చేర్చి చప్పట్లతో రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ రథోత్సవాన్ని తిలకించే అందుకోసం చుట్టుపక్కల గ్రామాలే కాకుండా ఆంధ్ర కర్ణాటక తెలంగాణ ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రథోత్సవం అనంతరం పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు మహిళలు చిన్నారులు స్వామి వారిని దర్శించుకొని తమ మొక్కుబడును తీర్చుకున్నారు ఆలయ ధర్మకర్త రాజా పంపన్న గౌడ్ వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయంలో క్యూ సిస్టం పాటించేందుకై ఉన్నత పాఠశాల హెచ్ఎం నజీర్ అహ్మద్ ప్రోత్సాహంతో ప్రత్యేక వాలంటరీ సిస్టం ఏర్పాటు చేసి భక్తులు ఆలయంలో పూజలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. అలాగే భక్తులకు ఆలయ మైదానంలోనే అన్నదాన దాసోహ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చల్వాది రంగమ్మ మరియు ఆమె తనయుడు పంపాపతి గ్రామ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ పంచాయతీ సిబ్బంది తదితరులు పారిశుద్ధ్య కార్యక్రమం తో పాటు భక్తులకు కావలసిన ఏర్పాట్లను ముందుండి చూసుకున్నారు.

**రథోత్సవ కార్యక్రమానికి కట్టుదిట్టమైన పోలీసు భద్రత:–** రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి వెంకటరామయ్య, ఆలూరు సిఐ వెంకటాచలపతి, హొలగుంద ఎస్ ఐ బాల నరసింహులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. రథోత్సవం కోసం ఇప్పటికే పోలీసు సబ్ డివిజన్ మరియు స్పెషల్ పార్టీ పోలీసులు సుమారు 50 మంది దాకా పోలీసులు భద్రతలో పాల్గొన్నారు. అలాగే ఆలూరు ఎస్సై దిలీప్ కుమార్, చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్, హాలహర్విఎస్సై చంద్ర, హొళగుంద ప్రొఫెషనరీ ఎస్ఐ మహబూబ్బాషాలు భద్రతా బందోబస్తును నిర్వహించారు.

**నేడు లంకా దహనం:–** శ్రీ సిద్దేశ్వర రథోత్సవంలో భాగంగా భక్తులకు ఎంతో ఇష్టమైన లంకా దహన కార్యక్రమం శనివారం రాత్రి కాళరాత్రిలో రంగురంగుల బాణాల కాంతులు వీర జిమ్ముతూ అందరిని అలరించనుంది. అంతకన్నా ముందు ఉదయం స్వామివారి మూల విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు జరిపి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అలాగే రాత్రి 8 గంటల ప్రాంతంలో కన్నడ నాటక మండలి వారి చేత ఏర్పాటు చేయనున్న కన్నడ భాష సామాజిక నాటకం "కుడుక కట్టిన తాళి" కూడా శనివారం రాత్రి నిర్వహించబడుతుంది.

### రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను

# త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్** రైల్వే ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు సంబంధించిన భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రైల్వే






అండర్ బ్రిడ్జి/రైల్వే ఓవర్ బ్రిడ్జి, తదితర రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదోని వద్ద నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్, కౌతాళం, ఆదోని మండలాలలోని ఎరిగేరి, కుప్పగల్ గ్రామాల్లో నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్, పెద్దకడబూరు మండలంలోని గవిగట్టు గ్రామంలో నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్, కకోసిగి మండలం ఇరంగల్ గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్, ఆదోని మండలం కడితోట గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్, హోలహర్వి మండలం సాకిబండ గ్రామం వద్ద లెవెల్ క్రాసింగ్, కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామం సమీపంలో నిర్మించనున్న లెవెల్ క్రాసింగ్ ల పురోగతిపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి భూ సేకరణ,ఇతర ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు... ఆదోని డివిజన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న లెవెల్ క్రాసింగ్ గేట్స్ ప్రాజెక్ట్స్ 201, 207 లను మే నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం నాయకుడు నాగేశ్వరరావును

# పరామర్శించిన రుద్రమ నాయుడు

**యాడికి ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని కమ్మ వీధికి చెందిన గంగినేని నాగేశ్వరరావు అనారోగ్యంతో కాలుకు ఆపరేషన్ చేయించుకోవడంతో శుక్రవారం



తెలుగుదేశం పార్టీ యాడికి మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు గంగినేని నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి పరామర్శించి వివరాలను తెలుసు కోవడం జరిగింది. అనారోగ్య సమస్య నుంచి తొందరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనా లని గంగినేని నాగేశ్వరరావుకు తెలిపారు. పరామర్శించిన వారిలో కోడూరు నీలకంఠారెడ్డి, రహంతుల్లా తదితర టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

### నగరపాలక సంస్థలో అవినీతి అనే పదం

# వినిపించకూడదు

**నూతన కమిషనర్ బాల స్వామికి ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన**

**ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన నూతన కమిషనర్ బాలస్వామి**

**పారిశుద్ధ్యం విషయంలో రాజీ పడవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన**

**అనంతపురం, ఫిబ్రవరి 07సూర్య న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థలో అవినీతి అనే పదం వినిపించకుండా చేయాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి నూతన కమిషనర్ బాల స్వామికి సూచించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ బాలస్వామి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని కలిశారు. క్యాంపు కార్యాలయంలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సందర్భంగా చర్చించారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, అలాగే సిబ్బంది పనితీరు వంటి అంశాల గురించి చర్చించారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల మీద సీరియస్ గా ఫోకస్ పెట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. పారిశుద్ధ్యం విషయంలో రాజీ పడవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. నగరపాలక సంస్థలో అవినీతి మచ్చను తుడిచివేయాలని ఈ విషయంలో ఎంతటి వారైనా సరే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఖచ్చితంగా నగరపాలక సంస్థను రాష్ట్రంలో అగ్రగామిగా ఉంచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ బాలస్వామి తెలిపారు.

# నిరుద్యోగభృతి చెల్లించాలి

**: సాకే నరేష్ డిమాండ్**

**అనంతపురము : ఫిబ్రవరి 07సూర్య న్యూస్ :** బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సాకే నరేష్ మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ఒక్క ఉద్యోగ నోటిఫి కేషన్ కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు అదేవి ధంగా ఎన్నికల హామీలో నిరుద్యోగులకు నెలకు 3 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం 8నెలలు కావొస్తున్నా దాని ఊసే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 2.30లక్షల మంది డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ ఇతర కోర్సులు పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారు వీరు ప్రభుత్వ ఉద్యోగాల కోసం లక్షల రూపాయలు ఖర్చు పెట్టి కోచింగ్ లు తీసుకుంటున్నారు, ఉద్యోగ నోటిఫికేషన్లు లేక వలసలు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరరం జనవరి 1 న జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని చెప్పి డ్రాఫ్ట్ క్యాలెండరు పేరుతో లీకులిచ్చి నిరుద్యోగులను మభ్యపెడుతున్నారని అన్నారు, రాష్ట్రంలో నిరుద్యోగం 30 శాతం పెరిగి దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ఇప్పటికైనా నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకపోతే నిరుద్యోగుల సత్తా చూపిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి, నరేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**7 నెలల వ్యవధిలో కొడవలూరు మండల అభివృద్ధికి 6 కోట్ల 50 వెచ్చించాం**

**షాదిమంజిల్ ఆధునీకరణకు 10 లక్షలు మంజూరు...వీధి లైట్లకు కూడా నోచుకోని గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయి**

**అధికారులు నాయకుల మధ్య సమన్వయం అవసరం...ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కొడవలూరు ఫిబ్రవరి07 సూర్య న్యూస్** చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో పల్లెలు ప్రగతి బాట పడుతున్నాయన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . 5 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవానికి కొడవలూరు మండల కేంద్రానికి విచ్చేసిన ఆమెకు టిడిపి కూటమి నాయకులు బ్రహ్మరథం పట్టారు. అడుగడునా హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. రోడ్డు ప్రారంభోత్సవ అనంతరం ఆమెషాదీ మంజిల్ సందర్శించారు. షాదీ మంజిల్ ఆధునీకరణ పనులకై ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో 10 లక్షలు %జూ=% నిధులు మంజూరు చేశారు. కొడవలూరు మండల వ్యవసాయ శాఖ కార్యాలయ మరమ్మత్తుల కోసం 5 లక్షల రూపాయలు కేటాయించారు. స్థానిక ప్రాధమిక వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వసతుల లేమిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపి నిధుల ద్వారా హాస్పిటల్ లో టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. అనంతరం ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గత ఐదేళ్లలో జరిగిన అరా కొరా పనులు కూడా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా





అసంపూర్తిగానే వున్నాయన్నారు. రోడ్లు, డ్రైన్లు లాంటి అభివృద్ధి పనులు స్థానిక నాయకులే నాణ్యతా ప్రమాణాలు పాటించి పూర్తి చేయాలని కోరారు. మార్చిలో ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. గతంలో తట్టెడు మట్టి కూడా వేయలేని పరిస్థితిలో వున్న గ్రామీణ ప్రాంతాలలో పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ మంత్రి అయ్యాక కొత్త రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఒక్క కొడవలూరు మండలంలోనే గత 7 నెలలలో 6 కోట్ల 50 లక్షల అభివృద్ధి పనులు చేశామన్నారు. మరో 1 కోటి మిగులు నిధులున్నాయన్నారు. అట్టడుగు వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలోనే న్యాయం జరుగుతుందన్నారు. స్థానిక నాయకులు గ్రామీణ సమస్యలపై దృష్టి సారించాలని అధికారులతో మమేకమై ప్రజా సమస్యలు తీర్చడంలో చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్బారావు, తహసీల్దారు స్ఫూర్తి రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జి ఎస్ శేఖర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు వెంకటరమణా రెడ్డి, మండల పార్టీ ఇంచార్జి ముంగమూరు శ్రీహరి రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, జిలానీబాషా, పంది శ్రీనివాసులు, వెంకీ, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రిషి ఈఎం యూపీ స్కూల్

# నేషనల్ వేర్ రెడ్ డే వేడుకలు

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు ఓబులవారిపల్లి మండలం రిషి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నేషనల్ వేర్ రెడ్ డే ఘనముగా నిర్వహించడం జరిగినది కరస్పాండెంట్ యువరాజ మాట్లాడుతూ నేషనల్ వేర్ రెడ్ డే గుండె జబ్బుల గురించి




అవగాహన పెంచడానికి నేషనల్ వేర్ రెడ్ డే వార్షిక కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేయడం జరిగినది ఈ దినోత్సవం ఫిబ్రవరి మొదటి శుక్రవారం నాడు జరుపుకుంటారు మహిళల్లో గుండె జబ్బుల గురించి అవగాహన పెంచడానికి 2004లో ఈ ప్రచారం ప్రారంభించబడినది మహిళ గుండె ఆరోగ్యాన్ని సూచించే ప్రచారానికి ఎరుపు రంగు దుస్తులు చిహ్నంగా మారాయి హెచ్ఎం దామోదరవల్లి మాట్లాడుతూ రెడ్ డే యొక్క ప్రాముఖ్యత దాని ప్రకాశవంతమైన ఆకర్షణను అధిగమించి ప్రీస్కూల్ విద్య యొక్క హృదయాలలోకి చొచ్చుకు పోతుంది ఈరోజు శక్తి అభిరుచి మరియు చర్యకు సూచించే ఎరుపు రంగుకు అంకితం చేయబడింది ప్రీ స్కూల్ విద్యార్థులకు ఇది ఉత్సాహాన్ని మరియు అన్వేషించాలని ఆసక్తిని రేకెత్తించే దృశ్య విందు రెడ్ డే అంటే రంగు గుర్తించడం మరియు పేరు పెట్టడం మాత్రమే అంటే రంగు గుర్తించడం మరియు పేరు పెట్టడం మాత్రమే కాదు ప్రకృతి సాంస్కృతి మరియు భాషలలో దాని స్థానాన్ని అర్థం చేసుకోవడానికి కూడా విద్యావేత్తలు అవసరమైన అభ్యాస ఫలితాలను సరదాగా అల్లుకునే రోజు ఇది పిల్లలకు ఎరుపు రంగు దుస్తులు ధరించమని ఆహ్వానించడం వేడుకకు వ్యక్తిత్వ వ్యక్తిగత స్పర్శకు ప్రతి బిడ్డ తమ దుస్తులు ఎంపిక ద్వారా తమకు తాము వ్యక్తపరచుకోవడానికి మరియు ఈడే సంతోషముగా జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

### రాయల చెరువు రైల్వే స్టేషన్లో ఎక్స్ ప్రెస్ ట్రైన్ లను ఆపాలని వినతి అందజేసిన

# మండల తెలుగుదేశం పార్టీ నాయకులు

**యాడికి ఫిబ్రవరి 07 సూర్య న్యూస్ :** మండల కేంద్రానికి అతి చేరువగా ఉన్న రాయలచెరువు రైల్వే స్టేషన్లో ఎక్స్ ప్రెస్ రైళ్లను నిలపాలని రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ని కలిసి వినతిపత్రం



అందజేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు, రాయల చెరువు లయన్స్ క్లబ్ వారు తెలియజేశారు. కరోనా కన్నా ముందు రాయలచెరువు రైల్వే స్టేషన్లో ఎగ్మోర్ ఎక్స్ప్రెస్ తో సహా పలు రైళ్ళను నిలిపే వారని వాటి వల్ల దూరప్రాంతాలకు వెళ్లే యాడికి మండల ప్రజలకు రవాణా సౌకర్యం అణువుగా ఉండేదని కానీ ఇప్పుడు వాటిని నిలుపకపోవడం వల్ల దూరప్రాంతాలకు వెళ్లే యాడికి మండల ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని కావున ధర్మవరం – మచిలీపట్నం మరియు కాచిగూడ – ఎగ్మోర్ వెళ్లే రైళ్లను రాయలచెరువు రైల్వే స్టేషన్ లో నిలపడం వల్ల ఆయా ప్రాంతాల్లో చదివే విద్యార్థులకు, వ్యాపార పరంగా వెళ్లే ప్రజలకు రవాణా సౌకర్యం అణువుగా ఉంటుందని రాయలచెరువు రైల్వే స్టేషన్ కు వచ్చిన డి.ఆర్.ఎం చంద్రశేఖర్ గుప్తా ను కలిసి వినతిపత్రం అందించామని తెలుగుదేశం నాయకులు, రాయల చెరువు లయన్స్ క్లబ్ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, నాగముణి రెడ్డి, నెట్టికంటయ్య, రహమతుల్లా, రమేష్ శ్రీకాంత్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చల్లా సూర్యనారాయణ, ఇస్మాయిల్ పాల్గొనడం జరిగింది.

### హెడ్ కానిస్టేబుల్ సోమల నాయక్ పై

# చర్యలు తీసుకోవాలి : సరోజ

**దేవనకొండ (రూరల్) జనవరి 07 సూర్య న్యూస్:** మండలంలోని స్థానిక మహిళ బోయ సరోజ ఇంటిపై కౌతాళం మండలంలోని విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ దాడి చేసి దాదాపుగా ఎనిమిది రోజులు కావస్తుంది దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఆమె ఫిర్యాదు పై స్పందించని పోలీసులు ఈ విషయంపై ఆమె మీడియా ముందుకు వచ్చి ఇలా వివరణ ఇచ్చారు బోయ సరోజ అను నాపై నేను ఒంటరిగా ఉన్న సమయం చూసి హెడ్ కానిస్టేబుల్




సోమల నాయక్ వారి అనుచరులతో మంకీ క్యాప్ పెట్టుకొని మా ఇంటిలోకి చొరబడి నాపై కత్తి పెట్టి అలాగే నాతో పాటు నా కొడుకు ను పై కత్తి పెట్టి మిమ్మల్ని చంపుతామని బెదిరిస్తూ నా దగ్గర ఉన్న లక్ష రూపాయలు క్యాష్ 10 తులాల చైన్ లాక్కొని అలాగే నా బీరువాలో ఉన్న చెక్కుబుక్కులు తీసుకొని చెక్కుపై సంతకం పెట్టకపోతే నీ కొడుకుని చంపుతామని బెదిరిస్తూ బలవంతంగా సైన్ చేపించుకున్నారు ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయగా ఇంతవరకు నాకు న్యాయం జరగలేదు దీనిపై నేను కర్నూలు జిల్లా ఎస్పీ ని కూడా కలిసిన ప్రయోజనం లేకుండా పోతుంది ఇలా అయితే సామాన్య ప్రజలు ఎలా బ్రతకగలరు అని ఆమె కోరారు నాపై దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షపడేలా చేయాలని దేవనకొండ సిఐ గారిని కోరారు లేకపోతే కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఎదుట నేను ఆత్మహత్య కైనా వెనుకాడనని ఆమె మాట్లాడారు అలాగే సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల వేడుకలో భారీగా మహిళా సంఘాలతో కలిసి ధర్నా చేపడతామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**చర్ల ఫిబ్రవరి 07 సూర్య న్యూస్:** గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ చర్ల మండలం లోని పూజారి గూడెం, లెనిన్ కాలనీ, సింగాసముద్రం గ్రామాల్లోని జి.యస్.యస్ డే కేర్ సెంటర్లోని 130 మంది నిరు పేద




విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నీలి ప్రకాష్, చర్ల ఎస్ ఐ కేశవ్ లు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి సంస్థ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో చైల్డ్ కేర్ సెంటర్ ఇంఛార్జిలు పూజారి రాజేశ్వరి, లక్ష్మీ నారాయణ, సంస్థ ప్రతినిధులు మురళీ కృష్ణరెడ్డి , సతీష్ డే కేర్ సెంటర్ సిబ్బంది, సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్, రిటైర్డ్ టీచర్ కొంగూరు. నర్సింహారావు గ్రామస్తులు పలువురు పాల్గున్నారు. ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన నీలి ప్రకాష్ ను సంస్థ ప్రతినిధులు శాలువా కప్పి సన్మానించారు.

### పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలాల

# హామీలను నెరవేర్చలని సిపిఐ నాయకులు డిమాండ్

**హిందూపురం ఫిబ్రవరి 07సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ నందు సిపిఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈసమావేశంకు హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు నివేశ స్థలాన్ని వెంటనే కేటాయించి ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల నివేశ స్థలాలపై సిపిఐ ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమ కార్యాచరణకు ఈ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, అంజి, మహదేవ్, పవిత్ర, శ్రీరాములు, జిల్లా సమితి సభ్యులు పవన్, లియాకత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష మరియు






కార్యదర్శులు బాలస్వామి, కదిరప్ప, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంజనబాబు, రామకృష్ణా, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోలా లక్ష్మి నారాయణ, వెంకట స్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి బాబు, ఉపాధ్యక్షులు మారుతి రెడ్డి, చౌలూరు రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు నాయక్, జిల్లా నాయకురాలు సంపూర్ణమ్మ, మహిళా సమైక్య జిల్లా నాయకురాలు జయమ్మ, సబిర, అనూష, యాస్మిన్ హిందూపురం పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి, ఏఐటియుసిఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు సమివుల్లా, కార్యదర్శి నౌషాద్, జియా,జిలాన్, ఏఐటీయూసీ నాయకులు సురేష్, ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.